జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | గురువారం 5 నవంబర్ 2026 | సంపుటి : 17 | సంచిక : 113 | పేజీలు : 8 | వెల : 1/-

RNI NO.APTEL/2010/36516

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, విద్యాసంస్థల ఇంచార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

94402 31967

శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, సూర్య చంద్రుల సమయాలు సూర్యోదయం : 5:28 , సూర్యాస్తమయం : 6:32 , చంద్రోదయం : 3:38 చంద్రాస్తమయం : 3:07 పంచాంగం, తిథి : శుద్ధ ద్వాదశి రా. 10:31 వరకు, తర్వాత త్రయోదశి, నక్షత్రం: విశాఖ రా. 8:10 వరకు, తర్వాత అనూరాధ, యోగం : సిద్ధం మ. 1:19 వరకు, తర్వాత సాధ్యం, కరణం: బవ ఉ. 9:47 వరకు, తర్వాత బాలవ రా. 10:31 వరకు, తర్వాత కౌలవ

Published From RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA | http://www.prajajyothinews.com | Mail : prajajyothidaily@gmail.com



"తాశీలీ"ద్వారా'ఫీల్డ్ వర్క్ నిల్ 'పైసలు ఫుల్'
"అమ్యమ్యాల"ఆర్ ఐ లు ఫిర్యాదు చేసిన చెవిన ఎక్కించుకోరు
10సంవత్సరాల నుంచి ప్రభుత్వ భూములు పలాయనమే
భూ రక్షకులే భక్షకులైనా వైనం
వందల ఎకరాల ప్రభుత్వ భూములు హంపట్
స్థానిక ఎమ్మెల్యేల సంగతి చెప్పనవసరం లేదు
రాజే భక్షకుడు అయితే రాజ్యం ఆకలితో పస్తులే
ప్రభుత్వనికి, ప్రజలకు "వారదులు" సైతం వాడేసుకున్నారు
సర్వే నెంబర్ 57,221,374 లో అన్ని అక్రమాలే
ఒక్క సర్వే నెంబర్లోనే 304 ఎకరాలు మాయం
"ప్రజాజ్యోతి" దిన పత్రిక కథనానికి స్పందన
హైడ్రా ఆగమనం
సుమారు 10 నుండి 15 ఎకరాలకు రక్షణ
పరికి చెరువు చుట్టూ హైడ్రా కంచ







సెంట్ భూమి రక్షించిన దాఖలు శూన్యం

కుత్బుల్లాపూర్ బ్యూరో నవంబర్ 4(ప్రజాజ్యోతి): తాహసీల్దార్ అనే పేరు చెబితేనే "తాశీలీ" అన్న రీతిగా మారిపోయింది తెలంగాణ రాష్ట్రం. గత ప్రభుత్వం నుండి నేటి వరకు తహశీల్దార్లు రక్షించిన ప్రభుత్వ భూములు వేళ్ళమీద లెక్కలు వేయవచ్చు. వాళ్ళ లాభాక్షణ కారణంగా వేలా ఎకరాల భూములను,భవిష్యత్తు తరాల అవసరాలకు ప్రభుత్వ భూములు లేకుండా చేశారు. కండ్లున్న చూడలేని దయనీయ స్థితిలో ప్రభుత్వ అధికారులు విధులు కొనసాగిస్తున్నారు. "తిలాపాపం తలపిడికేడు" అన్న చందంలా పాలకులు, అధికారుల వ్యవహార శైలి ఆచ్చర్యాన్ని, రోతని కలిగిస్తుంది. ప్రభుత్వ భూములు కాపాడండి అని ఫిర్యాదులు చేస్తే ఫిర్యాదు దారులను పిచ్చొల్లలగా చూస్తుంటే కంపరం కలిగిస్తుంది వాళ్ళ విధులు. ఎవరికోసం ఉద్యోగం చేస్తున్నారో, దేన్నీ కాపాడడం కోసం విధులు నిర్వహిస్తున్నారో, ఎవరిని ప్రసన్నం చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారో తెలియని అయోమయంలో కొలువును కొనసాగిస్తున్నారు.

ప్రభుత్వ భూముల పరిరక్షణలో రెవెన్యూ యంత్రాంగం విఫలమవుతోందా? ఆక్రమణలపై ఫిర్యాదులు చేసినా అధికారులు ఎందుకు స్పందించడం లేదు? ప్రజా ఆస్తులను కాపాడాల్సిన వారే నిర్లక్ష్యం వహిస్తున్నారనే ఆరోపణలకు సమాధానం చెప్పేదెవరు? తెలంగాణలో ప్రభుత్వ భూముల పరిరక్షణపై ఈ ప్రశ్నలు ఇప్పుడు కీలకంగా మారుతున్నాయి. సర్వే నంబర్లు 57, 221, 374 పరిధిలో అక్రమాలు జరిగాయనే ఆరోపణలు, ఒక్క సర్వే నంబర్‌లోనే 304 ఎకరాల భూమి మాయమైనట్లు వస్తున్న సమాచారం సమగ్ర విచారణ ఆవశ్యకతను చాటుతున్నాయి.

పదేళ్లుగా కొనసాగుతున్న భూముల బాగోతం?

గత ప్రభుత్వ కాలం నుంచి నేటి వరకు ప్రభుత్వ భూములను కాపాడేందుకు అధికారులు తీసుకున్న చర్యలపై సమీక్ష జరగాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమవుతున్నాయనే ఫిర్యాదులు వస్తున్నప్పటికీ, వాటిని అడ్డుకునేందుకు క్షేత్రస్థాయిలో ఎలాంటి చర్యలు చేపట్టారు? ఆక్రమణలకు గురైన భూములను గుర్తించి తిరిగి స్వాధీనం చేసుకున్నది ఎంత? ఇంకా ఆక్రమణల్లో ఉన్న ప్రభుత్వ భూముల విస్తీర్ణం ఎంత?



కల్వకుర్తి నియోజకవర్గంలో పీఏసీఎస్ నియామకాల ప్రక్రియ జోరు

తలకొండపల్లిలో సందిగ్ధత.. చైర్మన్ పదవిపై ఉత్కంఠ?

తలకొండపల్లి)కల్వకుర్తి, నవంబర్ 04 (ప్రజాజ్యోతి): రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గంలో పీఏసీఎస్ నియామకాల ప్రక్రియ జోరు అందుకుంది.ఇందులో భాగంగా మంగళవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జీవో కాపీలను విడుదల చేశారు.కల్వకుర్తి, ఆమనగల్,మాడ్గుల్,వెల్దండ పీఏసీఎస్ చైర్మన్ల నియామకానికి సంబంధించి

తలకొండపల్లి కస్తూర్బాలో కలకలం.. పిల్లలకు రక్షణేది..?

బాలికల పాఠశాలలో భద్రత మృగ్యం..

అధికారులు మేల్కొంటారా..?



తలకొండపల్లి నవంబర్ 04 (ప్రజాజ్యోతి): రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఇప్పుడు తీవ్ర కలకలం రేగింది. పేద కుటుంబాల నుంచి వచ్చి,భవిష్యత్తుపై ఎన్నో ఆశలతో హాస్టల్ లో ఉండి చదువుకుంటున్న బాలికలకు అక్కడ కనీస రక్షణ కూడా లేదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మంగళవారం రాత్రి జరిగిన ఘటనే దీనికి నిదర్శనంగా చెబుతున్నారు.రాత్రి వేళ ఓ విద్యార్థిని పాఠశాల ప్రహరీ గోడ దాటి బయటికి వెళ్లిందని సమాచారం.

గ్రామాల సమగ్ర అభివృద్ధే నా లక్ష్యం!



ప్రతి పల్లెకు ప్రగతి ఫలాలు అందిస్తా

ఎమ్మెల్యే కాలే యాదయ్య

ఈర్లపల్లి, గొల్లగూడెంలో రూ.29 లక్షల అభివృద్ధి పనులు ప్రారంభం

గ్రామపంచాయతీ కార్యాలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

ఎన్టీఆర్ గార్డెన్స్ లో ఘనంగా సదర్ ఉత్సవాలు

పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహణ





శేరిలింగంపల్లి, నవంబర్ 04 (ప్రజాజ్యోతి): దీపావళి పండుగను పురస్కరించుకుని మాజీ పార్లమెంట్ సభ్యులు శ్రీ అంజన్ కుమార్ యాదవ్, రాజ్యసభ పార్లమెంట్ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ గార్డెన్స్ ప్రాంగణంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సదర్ సమ్మేళనం ఘనంగా జరిగింది.ఈ సదర్ సమ్మేళనం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కవివిధ శాఖల మంత్రి,రాష్ట్ర యాదవ కురుమ కో-ఆపరేటివ్ కార్పొరేషన్ ఛైర్మెన్ మారబోయిన రఘునాథ్ యాదవ్, యాదవ బాంధవుల సమక్షంలో అత్యంత ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్,పటాన్ చెరు కార్పొరేటర్ శ్రీ మెట్టు కుమార్ యాదవ్,సీనియర్ నాయకులు మారబోయిన రాజు యాదవ్,గోధ నరేందర్ యాదవ్ తో కలిసి విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు.యాదవుల ఆత్మగౌరవానికి ప్రతీక అయిన సదర్ ఉత్సవాల్లో దున్నపోతుల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.యాదవ బంధువులు పెద్ద ఎత్తున తరలివచ్చి సందడి చేశారు.అనంతరం కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ... తెలంగాణ సంస్కృతి, యాదవుల సంప్రదాయానికి ప్రతీక అయిన సదర్ పండుగను ఇంత ఘనంగా నిర్వహిస్తున్న మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ కి,ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. యాదవులు ఎంతో కష్టపడి పెంచిన దున్నపోతులను ఈ వేదికపై ప్రదర్శించడం ఎంతో గర్వకారణమని, యాదవ బంధువుల ఐక్యతను చాటే ఈ సదర్ ఉత్సవం భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. అందరికీ దీపావళి మరియు సదర్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సత్యనారాయణ, రవీంద్ర చారీ, రాజు తదితరులు పాల్గొన్నారు.

సేవేరేజ్ లైన్ పనులు ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ నార్ని శ్రీనివాసరావు

శేరిలింగంపల్లి, నవంబర్ 04 (ప్రజాజ్యోతి): హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని లేక్ వ్యూ కాలనీ రోడ్ నెంబర్ ఒకటి లో నూతనంగా నిర్మిస్తున్న సెవెరేజ్ లైన్ పనులను జలమండలి అధికారులతో,కాలనీ వాసులతో కలసి టెంకాయ కొట్టి ప్రారంభించిన హైదర్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ నార్ని శ్రీనివాస రావు.ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ...లేక్ వ్యూ కాలనీ రోడ్ నెంబర్ ఒకటి లో నూతనంగా నిర్మిస్తున్న సెవెరేజ్ లైన్ పనులను జలమండలి అధికారులతో,కాలనీ వాసులతో కలసి టెంకాయ కొట్టి ప్రారంభించడం జరిందని,పనులను త్వరిత గతిన పనులు పూర్తి అయ్యేలా చూడాలని అధికారులకు చెప్పడం జరిగింది,అలానే రోడ్ నెంబర్ మూడవ లైన్ లో పునర్నిర్మించాల్సిన సెవెరేజ్ లైన్ పనుల అంచనాలను తీసుకొని ప్రతిపాదనలు సిద్ధం చేయాలని చెప్పడం జరిగింది,అలానే పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో డివిజన్ లో అత్యవసరం ఉన్న చోట,నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతలలో ప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని నార్ని శ్రీనివాసరావు తెలియచేశారు.ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని,
కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీలుగా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని,ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని నార్ని శ్రీనివాసరావు చెప్పడం జరిగినది,అలానే అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని,మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని,అదే విధంగా హైదర్ నగర్ డివిజన్ ను పిఎసి చైర్మన్ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ సహకారంతో అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన,అగ్రగామి డివిజన్గా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జలమండలి సూపర్వైజర్ నరేంద్ర, జీహెచ్ఎంసీ వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

సేవేరేజ్ లైన్ పనులు ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ నార్ని శ్రీనివాసరావు



శేరిలింగంపల్లి, నవంబర్ 04 (ప్రజాజ్యోతి): హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని లేక్ వ్యూ కాలనీ రోడ్ నెంబర్ ఒకటి లో నూతనంగా నిర్మిస్తున్న సెవెరేజ్ లైన్ పనులను జలమండలి అధికారులతో,కాలనీ వాసులతో కలసి టెంకాయ కొట్టి ప్రారంభించిన హైదర్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ నార్ని శ్రీనివాస రావు.ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ...లేక్ వ్యూ కాలనీ రోడ్ నెంబర్ ఒకటి లో నూతనంగా నిర్మిస్తున్న సెవెరేజ్ లైన్ పనులను జలమండలి అధికారులతో,కాలనీ వాసులతో కలసి టెంకాయ కొట్టి ప్రారంభించడం జరిందని,పనులను త్వరిత గతిన పనులు పూర్తి అయ్యేలా చూడాలని అధికారులకు చెప్పడం జరిగింది,అలానే రోడ్ నెంబర్ మూడవ లైన్ లో పునర్నిర్మించాల్సిన సెవెరేజ్ లైన్ పనుల అంచనాలను తీసుకొని ప్రతిపాదనలు సిద్ధం చేయాలని చెప్పడం జరిగింది,అలానే పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో డివిజన్ లో అత్యవసరం ఉన్న చోట,నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతలలో ప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని నార్ని శ్రీనివాసరావు తెలియచేశారు.ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని,
కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీలుగా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని,ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని నార్ని శ్రీనివాసరావు చెప్పడం జరిగినది,అలానే అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని,మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని,అదే విధంగా హైదర్ నగర్ డివిజన్ ను పిఎసి చైర్మన్ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ సహకారంతో అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన,అగ్రగామి డివిజన్గా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జలమండలి సూపర్వైజర్ నరేంద్ర, జీహెచ్ఎంసీ వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

సేవేరేజ్ లైన్ పనులు ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ నార్ని శ్రీనివాసరావు



శేరిలింగంపల్లి, నవంబర్ 04 (ప్రజాజ్యోతి): హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని లేక్ వ్యూ కాలనీ రోడ్ నెంబర్ ఒకటి లో నూతనంగా నిర్మిస్తున్న సెవెరేజ్ లైన్ పనులను జలమండలి అధికారులతో,కాలనీ వాసులతో కలసి టెంకాయ కొట్టి ప్రారంభించిన హైదర్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ నార్ని శ్రీనివాస రావు.ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ...లేక్ వ్యూ కాలనీ రోడ్ నెంబర్ ఒకటి లో నూతనంగా నిర్మిస్తున్న సెవెరేజ్ లైన్ పనులను జలమండలి అధికారులతో,కాలనీ వాసులతో కలసి టెంకాయ కొట్టి ప్రారంభించడం జరిందని,పనులను త్వరిత గతిన పనులు పూర్తి అయ్యేలా చూడాలని అధికారులకు చెప్పడం జరిగింది,అలానే రోడ్ నెంబర్ మూడవ లైన్ లో పునర్నిర్మించాల్సిన సెవెరేజ్ లైన్ పనుల అంచనాలను తీసుకొని ప్రతిపాదనలు సిద్ధం చేయాలని చెప్పడం జరిగింది,అలానే పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో డివిజన్ లో అత్యవసరం ఉన్న చోట,నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతలలో ప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని నార్ని శ్రీనివాసరావు తెలియచేశారు.ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీలుగా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని,ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని నార్ని శ్రీనివాసరావు చెప్పడం జరిగినది,అలానే అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని,మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని,అదే విధంగా హైదర్ నగర్ డివిజన్ ను పిఎసి చైర్మన్ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ సహకారంతో అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన,అగ్రగామి డివిజన్గా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జలమండలి సూపర్వైజర్ నరేంద్ర, జీహెచ్ఎంసీ వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ అంశాల పై సమీక్ష సమావేశం

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్, నవంబర్ 04, (ప్రజాజ్యోతి): శామీర్‌పేట మండలం అంతాయిపల్లిలోని ఐడీఓసీ కలెక్టరేట్ భవనంలో రెవెన్యూ అంశాలపై నిర్వహించిన సమీక్ష సమావేశానికి ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు.రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ల సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో రెవెన్యూ శాఖకు సంబంధించిన పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని రెవెన్యూ సమస్యలు, భూ సంబంధిత అంశాలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పెండింగ్ పనుల పరిష్కారానికి సంబంధించిన విషయాలపై ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సమావేశంలో పాల్గొన్నారు.

పైప్‌లైన్ మరమ్మతులు పూర్తి.. రేపటి నుంచి యథావిధిగా నీటి సరఫరా

పృథ్వీ చౌదరి, టీపీసీసీ జనరల్ సెక్రటరీ



ఎల్బీనగర్ నవంబర్ 4 (ప్రజా జ్యోతి) జడ్జెస్ కాలనీ, సహారా బ్యాక్‌సైడ్, ఆటోనగర్ ప్రాంతాలకు నీటి సరఫరా చేసే ప్రధాన పైప్‌లైన్ నిన్న పగిలిపోవడంతో ఆయా ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించిన టీపీసీసీ జనరల్ సెక్రటరీ పృథ్వీ చౌదరి వెంటనే స్పందించారు. హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులతో మాట్లాడి పైప్‌లైన్ మరమ్మతు పనులను తక్షణమే ప్రారంభించేలా చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం మరమ్మతు పనులు పూర్తవుతున్నాయని, రేపటి నుంచి మూడు ప్రాంతాలకు ఎలాంటి అంతరాయం లేకుండా యథావిధిగా నీటి సరఫరా జరుగుతుందని పృథ్వీ చౌదరి తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమస్యను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే తమ లక్ష్యమని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని ఆయన స్పష్టం చేశారు.

బండారి జంగారెడ్డి 21వ వర్ధంతి

నివాళులర్పించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి కుటుంబ సభ్యులు





ఉప్పల్ నవంబర్ 04, (ప్రజాజ్యోతి): ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తండ్రి బండారి జంగారెడ్డి 21 వ వర్ధంతి సందర్భంగా చీర్యాల లోని బండారి వ్యవసాయ క్షేత్రం లో సమాధికి నివాళులు అర్పించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి .ఈ కార్యక్రమంలో బండారి నర్సింహారెడ్డి,నీలం రెడ్డి, వెంకట్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు బంధువులు తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై అవగాహన కార్యక్రమం

. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి: రావుల సతీష్



బోయిన్ పల్లి, నవంబర్ 4 (ప్రజా జ్యోతి): కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని వార్డు--5, శ్రీపురి కాలనీ, గౌతమ్ కాలేజ్ సమీపంలో రావుల సతీష్ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టభద్రులకు ఎమ్మెల్సీ ఓటు నమోదు ప్రాముఖ్యతను వివరించారు. అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పట్టభద్రుల గొంతుక బలంగా వినిపించాలంటే ఓటు హక్కును వినియోగించుకోవడంతో పాటు ఓటరు నమోదు ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.పట్టభద్రుల సమస్యలు, వారి హక్కులు, అభిప్రాయాలకు శాసనమండలిలో తగిన ప్రాతినిధ్యం లభించాలంటే అర్హులైన ప్రతి ఒక్కరూ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు కావడం ఎంతో అవసరమని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పలువురు పట్టభద్రులకు ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించారు.



కల్తీ కల్లు నాటుసారాపై ఉక్కుపాదం మోపండి

టాస్క్‌ఫోర్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్, డీటీఎఫ్, ఎక్సైజ్ టీమ్‌లకు
ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అవినాశ్ మహంతి అదేశాలు
పలు టీమ్‌లకు ప్రసంశ పత్రాలతోపాటు నగదు రివార్డులు





శేరిలింగంపల్లి, నవంబర్ 04 (ప్రజాజ్యోతి): కల్తీ కల్లు తయారు చేయడానికి వినియోగిస్తున్న మత్తు పదార్థాలను,నాటుసారా తయారీకి వినియోగించే ముడి సరుకులపై ఉక్కుపాదం మోపాలని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అవినాశ్ మహంతి అదేశాలిచ్చారు.డ్రగ్ కంట్రోల్ అడ్మీస్టేషన్ సమావేశ మందిరంలో బుధవారం 16 ఎక్సైజ్ ఎస్టీఎఫ్, ఎన్‌ఫోర్స్‌మెంట్, డీటీఎఫ్‌తో పాటు ఎక్సైజ్ టీమ్‌లకు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అవినాశ్ మహంతి చేతుల మీదుగా ప్రసంశ పత్రాలు,నగదు రివార్డులను అందించారు.నిత్యం డ్రగ్స్, గంజాయి, నాన్ డ్యూటి పెయిడ్ లిక్కర్ రావాణలో ప్రతిభ కనబరుస్తున్నందుకు డైరెక్టర్ అన్ని టీమ్‌లను అభినందించారు.వీటితోపాటు ఆల్ఫోజోలం, బెల్లం, పటిక రవాణపై పటిష్టమైన కార్యాచరణతో ముందుకు సాగాలని,దిగుమతి మూలాలపై గట్టి నిఘా పెట్టి ఆల్ఫోజోలం రవాణకు అడ్డుకోవాలని అన్నారు.నాటుసారా తయారీ కేంద్రాలపై నిత్యం దాడులలు కొనసాగించాలని అన్నారు. రాజేంద్రనగర్‌లో గంజాయితో పాటు రివ్వాలర్, పిస్తోలను స్వాధీనం పటుకున్న సీఐ ప్రవీణ్‌కుమార్ టీమ్‌ను అన్ని టీమ్‌ల ముంద అభినందించారు.గంజాయి, డ్రగ్స్,బెల్లం పట్టుకున్న 16 టీమ్‌లకు డైరెక్టర్ చేతుల మీదుగా నగదు రివార్డులను అందించారు. డైరెక్టర్ వెంట జాయింట్ కమిషనర్ అంజన్‌రావు, ఇంచార్జీ ఏసీ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఫయాజోద్దీన్‌లు ఉన్నారు.

పరికి చెరువు చుట్టూ కంచి వేయడాన్ని స్వాగతిస్తున్నాం

సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్



కుత్బుల్లాపూర్ నవంబర్ 4(ప్రజా జ్యోతి) జగద్గిరిగుట్ట, ఎల్లమ్మ బండ, గాజులరామారం, శ్రీనివాస్ నగర్ వరకు సుమారు 45 ఎకరాల్లో విస్తరించి ఉన్న పరికి చెరువును కాపాడాలని గత కొద్ది సంవత్సరాలుగా భారత కమ్యూనిస్టు పార్టీ మరియు కలిసి వచ్చిన ఇతర పార్టీల ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించామని దానికి స్పందనగా గతంలో హైడ్రా కంచె వేస్తే అక్కడి కంచెను కూడా తొలగించి నిర్మాణాలు సాగుతున్నాయని తెలుసుకొని నేడు హైడ్రాధికారులు మరోసారి కంచి వేయడానికి రావడం హర్షించదగినదని నేడు సిపిఐ జగద్గిరిగుట్ట కార్యాలయం వద్ద అన్నారు.కానీ అక్కడ ఏర్పాటు అయినటువంటి కొన్ని ఇండ్లు గతంలో హైడ్రా కూల్చివేసినపటికి కబ్జాదారులు మరోసారి వాటిని నిర్మిస్తూ పక్క స్థలాలను కూడా సుమారు 20 నుంచి 30 లక్షలకు అమ్మి ప్రజలను మోసం చేస్తున్నారని ఇలా మోసపోయిన వారు గతంలో కొన్ని టీవీల ఎదురుగా కూడా చెప్పడం జరిగిందని అయినప్పటికీ అధికారులు దానిపైన క్షుణ్ణంగా పరిశీలించకపోవడం వల్లే కబ్జాదారులను శిక్షించకపోవడం వల్లే మళ్లీ ఇలాంటి కొత్త నిర్మాణాలు ఏర్పడుతున్నాయని ఇప్పటికైనా హైడ్రాధికారులు పట్టిష్టమైనటువంటి కంచెను ఏర్పాటు చేసి వాటిని తొలగించిన వారిని గుర్తించి శిక్షించాల్సిందిగా డిమాండ్ చేశారు. హైదరాబాదులో అనేక చెరువులను కాపాడి అందంగా తీర్చిదిద్దుతున్నటువంటి హైడ్రా పరికిచెరువును కూడా అందంగా తీర్చిదిద్దాలని అనేకసార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ పట్టించుకోకపోవడం జగద్గిరిగుట్ట వాసులకు అనేక అనుమానాలకు దారితీస్తుందని ఆ అనుమానాలను నివృత్తి చేసేలా నేడు హైడ్రాధికారులు కంచెను వేయాలని తద్వారా భవిష్యత్ తరాలకు నీతి అవసరాలను తీర్చిదిద్దుతున్నట్టు అవుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ ప్రజానాట్యమండలి గౌరవాధ్యక్షులు ప్రవీణ్ అధ్యక్షులు బాబు యువజన సంఘం కార్యదర్శి కీర్తిలు పాల్గొన్నారు.

గ్రామాల సమగ్ర అభివృద్ధే నా లక్ష్యం!

ప్రతి పల్లెకు ప్రగతి ఫలాలు అందిస్తా
ఎమ్మెల్యే కాలే యాదయ్య
ఈర్లపల్లి, గొల్లగూడెంలో రూ.29 లక్షల అభివృద్ధి పనులు ప్రారంభం
గ్రామపంచాయతీ కార్యాలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి





చేవెళ్ల, నవంబర్ 4 (ప్రజాజ్యోతి): గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రతి పల్లెకు ప్రగతి ఫలాలు అందించేందుకు కృషి చేస్తున్నామని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల మండలంలోని ఈర్లపల్లి, గొల్లగూడెం గ్రామాల్లో రూ.29 లక్షల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి హాజరయ్యారు.

ఈర్లపల్లిలో రూ.9 లక్షల పనులు

ఈర్లపల్లి గ్రామంలో రూ.5 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ ప్రహరీ గోడను, రూ.4 లక్షలతో ఏర్పాటు చేసిన నూతన వీధి దీపాలను గ్రామ ఎమ్మెల్యే కాలే యాదయ్య గ్రామ సర్పంచ్ ముత్తంగి లావణ్య రాజశేఖర్ తో కలిసి ప్రారంభించారు. రైతు బజార్ కూడా ప్రారంభించారు. అలాగే సత్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2లక్షల వ్యయంతో నీటి శుద్ధి కేంద్రాన్ని రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు సత్యం ఫౌండేషన్ చైర్మన్ చింపుల సత్యనారాయణ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. గ్రామీణ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలని ఉద్దేశంతో సత్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నీటి శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. సేవా భావంతో ముందుకు వచ్చి గ్రామస్తులకు తాగునీటి సదుపాయం కల్పించిన సత్యం ఫౌండేషన్ నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు.

గొల్లగూడలో నూతన పంచాయతీ భవనం

గొల్లగూడ గ్రామంలో రూ.20 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి ఎమ్మెల్యే యాదయ్య గొల్లగూడ గ్రామ సర్పంచ్ చెవుల నిర్మల సర్సింలు తో కలిసి ప్రారంభించి గ్రామస్తులకు అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ చైర్ పర్సన్ సమత వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ రాము గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, డిసిసి మాజీ ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, కౌన్సిలర్లు ధవల్గారి గోపాల్ రెడ్డి, మద్దెల శ్రీనివాస్, సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు లొంక శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు గిరిధర్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు బాబు యువజన సంఘం కార్యదర్శి కీర్తిలు పాల్గొన్నారు.



ఉపాధి హామీ పనులల్లో నిర్లక్ష్యం చేయొద్దు

రూ 4కోట్ల 43 లక్షల పనులపై సమీక్ష
కూలి డబ్బుల చెల్లింపులో అవకతవకలకు అవకాశం లేదని వెల్లడి





తాండూరు నవంబర్ 4 ప్రజా జ్యోతి :- వికారాబాద్ జిల్లా తాండూరు మండలంలోని పలు గ్రామాలలో చేపట్టిన ఉపాధ్యాయమి పనులపై సామాజిక తనిఖీ లో భాగంగా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథులుగా , డి ఆర్ డి ఓ ఏపీడి సత్తయ్య, డి ఆర్ డి ఓ విజిలెన్స్ అధికారిణి కుసుమ మాధురి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. 2026- 2027 ఆర్థిక సంవత్సరం సామాజిక తనిఖీలో భాగంగా. 703 పనులకు గాను రూ 4 కోట్ల నలభై మూడు లక్షల నిధులు ఖర్చు చేసినట్లు వివిధ గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు, సామాజిక అతనికి ఆడిటర్లు సమావేశము ముందు వెల్లడించారు. ఈ సందర్భంగా ఏపీ డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో వికాసి భారతి పర్ రోజు గారు అండ్ అభివికాస మిషన్ గ్రామీణ్ ద్వారా కూలీలకు పని కల్పించడంతోపాటు ఆన్లైన్ నమోదు ప్రక్రియ కొనసాగుతుందని చెప్పారు. కూలీలకు రోజుకు రూ 308 రూపాయలు విడుదల చేయనుందని చెప్పారు. అదేవిధంగా గ్రామంలో 40 కూలీలకు పైగా ఉంటే అదనంగా ఒక మేటికి బాధ్యతలు ఇచ్చే ఏర్పాటు కూడా ఉంది అన్నారు. అదేవిధంగా 18 సంవత్సరాలు నిండిన వయోజనులకు ఉపాధి హామీ పనుల కోసం దరఖాస్తులు చేసుకుని వెసులుబాటు కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విశ్వ ప్రసాద్ ఏపీఓ నర్సోత్తం రెడ్డి, వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు, ఈసి మధుసూదన్ రెడ్డి, పలు శాఖల అధికారులు పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులున్నారు.

హెచ్-సిటీ గ్రేడ్ సెపరేటర్ రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన సిఎంసి కమిషనర్



శేరిలింగంపల్లి,నవంబర్ 04 (ప్రజాజ్యోతి): సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఖాజాగూడ, ఐఐఐటీ జంక్షన్ల వద్ద జరుగుతున్న హెచ్-సిటీ గ్రేడ్ సెపరేటర్ పనులతో పాటు సీపీ సైబరాబాద్ పరిధిలో చేపడుతున్న రోడ్డు విస్తరణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి,కీలక మౌలిక సదుపాయాల అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు.ఈ తనిఖీలో చీఫ్ ఇంజనీర్, చీఫ్ సిటీ ప్లానర్,జోనల్ కమిషనర్,శేరిలింగంపల్లి జోన్ సీపీ,డిప్యూటీ కమిషనర్,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తదితర సంబంధిత అధికారులు కమిషనర్ వెంట పాల్గొన్నారు.ఈ సందర్భంగా కమిషనర్ జరుగుతున్న పనుల పురోగతిని సమీక్షించి, పనులను వేగవంతం చేసి,పెండింగ్‌లో ఉన్న అన్ని పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.ఈ మౌలిక సదుపాయాల అభివృద్ధి పనుల ద్వారా ట్రాఫిక్ రాకపోకలు సులభతరం కావడంతో పాటు, ట్రాఫిక్ రద్దీ తగ్గి ప్రజలకు మెరుగైన ప్రయాణ సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని కమిషనర్ పేర్కొన్నారు.పనుల పురోగతిని అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని,సంబంధిత శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలని, పనుల సకాలంలో పూర్తి కావడానికి ఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.సైబరాబాద్ పరిధిలో పట్టణ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడంతో పాటు మెరుగైన ట్రాఫిక్ నిర్వహణకు సిఎంసి కట్టుబడి ఉంది.

వినియోగదారులకు నాణ్యమైన స్వీట్స్ అందించాలి

ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ కుమార్ రెడ్డి
చేగూర్ లో జై బాలాజీ రామ్ లాల్ స్వీట్ హౌస్ ప్రారంభం
ప్రోపరేటర్ అరవింద్ మీర్జాకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి





కొత్తూరు నవంబర్ 04 (ప్రజా జ్యోతి) వినియోగదారులకు నాణ్యమైన స్వీట్స్ అందించాలని ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ కుమార్ రెడ్డి అన్నారు.బుధవారం నందిగామ మండలంలోని చేగూర్ లో జై బాలాజీ రామ్ లాల్ స్వీట్ హౌస్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ కుమార్ రెడ్డి హాజరై ప్రోపరేటర్ అరవింద్ మీర్జా ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వినియోగదారులకు మంచి స్వీట్స్ అందిస్తే వ్యాపారంలో రాణించవచ్చని ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిస్ చైర్మన్ మామిళ్ల విటల్,బుగ్గన్ గూడ మాజీ సర్పంచ్ రాజు,చేగుర్ కంటెస్టెంట్ సర్పంచ్ బంటారం మల్లేష్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు బండ మల్లేష్,బండ శ్రీనివాస్, నరేందర్,శేఖర్ గౌడ్,గుండాల శీను,శ్రీశైలం మహేందర్, రవీంద్ర, అభిరామ్,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

దీపావళి వేళ చిన్నారుల కంటి భద్రతపై వాసన్ ఐ కేర్ అవగాహన





శేరిలింగంపల్లి,నవంబర్ 04 (ప్రజాజ్యోతి): దీపావళి పండుగ సందర్భంగా బాణసంచా ప్రమాదాల నుంచి చిన్నారుల కళ్లను కాపాడుకోవాలని వాసన్ ఐ కేర్ వైద్యులు తల్లిదండ్రులకు సూచించారు.చందానగర్ లోని గంగారం సమీపంలోని వాసన్ ఐ కేర్ సెంటర్లో 'సురక్షిత కళ్లు మరింత సురక్షిత దీపావళి' పేరుతో అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్. వికాస్ సర్,డాక్టర్.రతన్ కుమార్ (మెడికల్ డైరెక్టర్),డాక్టర్ ఉమ, డాక్టర్. స్నేహిత,డాక్టర్.తేజస్విని, డాక్టర్.శైలజ, డాక్టర్. రేష్మ, మాట్లాడుతూ.. నవంబర్ 4 నుంచి 12వ తేదీ వరకు బాణసంచా ప్రమాదాల్లో కంటి గాయాలకు గురైన 15 ఏళ్లలోపు చిన్నారులకు ఉచిత కంటి వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు.బాణసంచా కాల్చే సమయంలో పిల్లలు తప్పనిసరిగా రక్షణ కళ్లజోడు ధరించేలా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ప్రమాదవశాత్తు కంటికి గాయమైతే వెంటనే వాసన్ ఐ కేర్ ఆసుపత్రిని సంప్రదించాలని సూచించారు.అవసరమైతే శస్త్రచికిత్సలు సైతం ఉచితంగా నిర్వహిస్తామని, ఈ సేవలు దేశవ్యాప్తంగా ఉన్న అన్ని వాసన్ ఐ కేర్ కేంద్రాల్లో అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. కార్యక్రమంలో వాసన్ ఐ కేర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు జాబితా అందజేత

1,200 మంది పట్టభద్రుల వివరాలను గజ్జెల నాగేష్‌కు అందించిన మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్



బోయిన్ పల్లి, నవంబర్ 4 (ప్రజా జ్యోతి): ఓల్డ్ బోయిన్‌పల్లిలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమానికి సంబంధించి 1,200 మంది పట్టభద్రుల ఓటరు నమోదు జాబితాను కూకట్‌పల్లి నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్‌రోల్‌మెంట్ ఇన్‌చార్జ్ గజ్జెల నాగేష్‌కు ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు చేపట్టిన నమోదు ప్రక్రియ వివరాలను ఆయనకు వివరించారు. పట్టభద్రుల హక్కులను పరిరక్షించడంతో పాటు వారి సమస్యలను చట్టసభలో ప్రస్తావించేందుకు ఎమ్మెల్సీ ఓటరు నమోదు ఎంతో కీలకమని నాయకులు పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకునేలా మరింత విస్తృతంగా అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఇర్ఫాన్, కార్యదర్శి హరినాథ్, శ్రీనివాస్ రెడ్డి, రాజు యాదవ్, బుర్రి యాదగిరి, మహేందర్ యాదవ్, మోహన్, మోహన్ ముదిరాజ్, నాని యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్లో ఎమ్మెల్సీ ఓటరు నమోదు పై కాంగ్రెస్ ప్రత్యేక కార్యక్రమం

మాజీ కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి





ఉప్పల్, నవంబర్ 04, (ప్రజాజ్యోతి): ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా ఉప్పల్‌లోని వీటీ కమాన్ వద్ద బుధవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు ఈగ ఆంజనేయులు ఆధ్వర్యంలో, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి హాజరై మాట్లాడారు. ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియలో అర్హులైన వారు భాగస్వాములు కావాల్సిన అవసరాన్ని ఆమె వివరించారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో కీలకమని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశంగా నిర్వహించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఈగ అంజయ్య ముదిరాజ్,బాకారం లక్ష్మణ్,ఎస్ సి సెల్ అధ్యక్షులు లింగంపల్లి రామకృష్ణ, తుమ్మల దేవిరెడ్డి,తుమ్మల రాజేందర్ రెడ్డి, భూత్కూర్ రాజు,కంచమిది శ్రీనివాస్,గొరిగే మహేష్,అలుగుల అనిల్ కుమార్,మహంకాళి రాజు,నవీన్,రంగుల శేఖర్ ముదిరాజ్, బకారం అరుణ్,జనగామ రామకృష్ణ, అల్వాల భాస్కర్, అన్వార్ పాషా, సబ్బా రెడ్డి, కడప నర్సింగ్ రావు,బజార్ నవీన్ గౌడ్,బోడిగే మల్లేష్,నోముల సురేష్,మహేందర్ రెడ్డి,విజయ్ గుప్తా, కుశంగళ సతీష్ సైసీన్,సత్తి,వెంకటేష్ సెట్, కుయ్య శ్రీనివాస్ మమతా కుమార్, ప్రశాంత్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆల్ ఇండియా ఐపిఎస్సి వాలీబాల్‌లో (హెచ్ పి ఎస్) రామంతాపూర్ బాలుర సత్తా

అండర్-14 టైటిల్, అండర్-17 కాంస్య పతకం



ఉప్పల్,నవంబర్ 04, (ప్రజాజ్యోతి): బి.కె. బిర్లా సెంటర్ ఫర్ ఎడ్యుకేషన్, పూణే ఆధ్వర్యంలో జరిగిన ఆల్ ఇండియా ఐపీఎస్సీ వాలీబాల్ టోర్నమెంట్‌లో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, రామంతాపూర్ బాలుర జట్లు అద్భుత ప్రదర్శన కనబరిచాయి.అండర్-14 జట్టు ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను గెలుచుకోగా, అండర్-17 జట్టు కాంస్య పతకాన్ని సాధించింది. అండర్-14: ఛాంపియన్స్ – ఒక్క సెట్ కూడా ఓడిపోకుండా లీగ్ రౌండ్ నుండి క్వాలిఫై అయిన తర్వాత, అండర్-14 జట్టు సెమీ-ఫైనల్‌లో హెచ్ పి ఎస్ బేగంపేట్ ను 2-0 తేడాతో (25-17, 25-19) ఓడించింది. ఫైనల్‌లో ఆతిథ్య జట్టు బి.కె. బిర్లాను 2-0 తేడాతో (27-25, 25-9) ఓడించి, టోర్నమెంట్‌లో ఒక్క సెట్ కూడా ఓడిపోకుండా ఛాంపియన్ షిప్‌ను కైవసం చేసుకుంది.అండర్-17: కాంస్య పతకం అండర్-17 జట్టు కూడా లీగ్ రౌండ్ నుండి క్వాలిఫై అయింది కానీ సెమీ-ఫైనల్‌లో ఎమరాల్డ్ హైట్స్ చేతిలో 0-2 తేడాతో (25-27, 21-25) ఓడిపోయింది. తొలి సెట్ కేవలం రెండు పాయింట్ల తేడాతో నిర్ణయమైంది. ఆ తర్వాత జట్టు పుంజుకుని మూడో స్థానం కోసం జరిగిన మ్యాచ్‌లో హెచ్ పి ఎస్ బేగంపేట్‌ను 2-0 తేడాతో (25-24, 25-14) ఓడించి కాంస్య పతకాన్ని సాధించింది.

బోయిన్ పల్లి లో ఘనంగా సదర్ సమ్మేళనం

యాదవ సోదరులతో కలిసి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీగణేష్





బోయిన్ పల్లి, నవంబర్ 4 (ప్రజా జ్యోతి): బోయిన్ పల్లి లో కాంగ్రెస్ నాయకుడు బాలరాజు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సదర్ సమ్మేళనంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా యాదవ సోదరులతో కలిసి సదర్ వేడుకల్లో పాల్గొని సందడి చేశారు.యాదవుల సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, ఐక్యతకు ప్రతీకగా నిలిచే సదర్ సమ్మేళనం ఎంతో ప్రత్యేకమైనదని ఎమ్మెల్యే శ్రీగణేష్ పేర్కొన్నారు. తరతరాలుగా వస్తున్న ఈ సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.పశు సంపద సంరక్షణలో, పాడి పరిశ్రమ అభివృద్ధిలో యాదవుల పాత్ర ఎంతో కీలకమని, పాలు, పాల ఉత్పత్తుల ద్వారా సమాజానికి యాదవులు అందిస్తున్న సేవలు అభినందనీయమని తెలిపారు.ఈ సందర్భంగా యాదవ సోదరులందరికీ సదర్ సమ్మేళన శుభాకాంక్షలు తెలియజేశారు. వేడుకల్లో పాల్గొన్న వారితో కలిసి ఎమ్మెల్యే ఉత్సాహంగా సందడి చేశారు.

ఎమ్మెల్యే శంకర్ ను మర్యాదపూర్వ కలుసుకున్న కొత్తూరు ట్రాఫిక్ సిఐ ఉపేందర్

నూతన ట్రాఫిక్ సీఐ ఉపేందర్‌కు ఎమ్మెల్యే శంకర్ సూచనలు



కొత్తూరు నవంబర్ 04 (ప్రజా జ్యోతి) కొత్తూర్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన సీహెచ్ ఉపేందర్ బుధవారం షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ నూతన సీఐకి శుభాకాంక్షలు తెలియజేశారు. ట్రాఫిక్ సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పట్టణాలు, ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.

తాత్కాలిక భవనంలో చదువులు ఎలా.!

విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలా... హరీష్ రావు

మెడికల్ కాలేజ్ విద్యార్థుల సమస్యను పరిష్కరించాలి



ఇబ్రహీంపట్నం నవంబర్ 4 ప్రజాజ్యోతి: మౌలిక వసతులతో కూడిన శాశ్వత మెడికల్ కాలేజీ భవనాన్ని నిర్మించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని హరీష్ రావు అన్నారు. మౌలిక వసతుల కొరతతో మహేశ్వరం ప్రభుత్వ మెడికల్ కాలేజీ విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు రాజకీయంగా చర్చనీయాంశంగా మారాయి. ఇబ్రహీంపట్నం మండలం, మంగళపల్లి సమీపంలోని భారత్ ఇంజనీరింగ్ కాలేజీలో తాత్కాలికంగా నిర్వహిస్తున్న మెడికల్ కాలేజీని బుధవారం మాజీ మంత్రులు, తన్నీరు హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి, రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలోని వసతులను పరిశీలించి, విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడారు. తరగతులు, ఇతర విద్యా సంబంధిత అవసరాలకు సరైన మౌలిక వసతులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని విద్యార్థులు నేతలకు వివరించారు. తాత్కాలిక భవనంలో చదువులు కొనసాగించడం వల్ల ఎదురవుతున్న సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. అన్ని మౌలిక వసతులతో కూడిన సొంత భవనాన్ని నిర్మించి, విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని విద్యార్థులు బీఆర్ఎస్ నేతలను కోరారు. విద్యార్థుల సమస్యలను పరిశీలించిన నాయకులు వారి ఆందోళనకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు, సంక్షేమ పథకాలు కల్పించాలి



అల్వాల్ నవంబర్ 4 (ప్రజా జ్యోతి) తెలంగాణ ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అల్వాల్‌లో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 49వ రోజుకు చేరుకున్నాయి. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో త్యాగాలు చేసి, ఉద్యమంలో కీలకంగా పోరాడిన ఉద్యమకారులకు ప్రభుత్వం తగిన గుర్తింపు, గౌరవం కల్పించాలని దీక్షా శిబిరం వేదికగా నాయకులు డిమాండ్ చేశారు.ఉద్యమకారుల సంక్షేమానికి సంబంధించిన విధివిధానాలను ప్రభుత్వం వెంటనే ఖరారు చేయాలని, అర్హులైన ప్రతి ఉద్యమకారుడికి గుర్తింపు కార్డులు మంజూరు చేయడంతో పాటు సంక్షేమ పథకాలను అందించి న్యాయం చేయాలని కోరారు. రాష్ట్ర సాధన కోసం ఉద్యమకారులు చేసిన త్యాగాలను ప్రభుత్వం గుర్తించి, ఇచ్చిన హామీలను కార్యరూపంలోకి తీసుకురావాలని వారు విజ్ఞప్తి చేశారు. 49వ రోజు చేపట్టిన రిలే నిరాహార దీక్షలో విద్యార్థి జేఏసీ నాయకుడు నిఖిల్ పాల్గొని దీక్షకు కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో పటోళ్ల సురేందర్ రెడ్డి, పుట్నాల కృష్ణ, దయాకర్, ముత్యాలు, మల్లేష్, రమేష్, అరుణ్ రాము, సత్తయ్య తదితరులు పాల్గొని దీక్షకు సంఘీభావం తెలిపారు.

292 డివిజన్, సాయిబాబా నగర్ పరిధిలోని తెలుగు తల్లి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో వారి కమ్యూనిటీ హాల్ లో ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది.

కుత్బుల్లాపూర్ నవంబర్ 4(ప్రజా జ్యోతి) తెలుగు తల్లి నగర్ అధ్యక్షులు తారా సింగ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వారాల వినోద్ కుమార్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారాల వినోద్ కుమార్ మాట్లాడుతూ, ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహించినందుకు లికమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజల ఆరోగ్యం కోసం ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషకరమని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రాజ్ కుమార్ ముదిరాజ్, తారా సింగ్, కరాటే శీను, నారాయణ, బద్రి, లక్ష్మణ్, జహీర్, కాసా రాధాకృష్ణ తో పాటు పెద్ద సంఖ్యలో బస్తీ వాసులు, నాయకులు పాల్గొనడం జరిగింది.



275వ డివిజన్ అధ్యక్షులు వరగాని వాసు జన్మదిన వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన కొలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్ నవంబర్ 4(ప్రజా జ్యోతి) కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 275వ డివిజన్ బండారి లేఔట్ డివిజన్ అధ్యక్షులు వరగాని వాసు జన్మదిన వేడుకలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి హాజరై, ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ, వరగాని వాసు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు మైసిగారి శ్రీనివాస్, బొమ్మ వెంకటేశ్వర రెడ్డి, రాష్ట్ర మహిళ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్, రాష్ట్ర మహిళ కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి రఫియా బేగమ్, నిజాంపేట్ సర్కిల్ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇందిరా కడియాల, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రమేష్ బాబు, బిక్కన్ షా, ఆలేటి శ్రీనివాస్, కల్లోజి రవి, రామ్ చందర్ నాయక్, జితేందర్ రెడ్డి, బాల బ్రహ్మచారి, యశోద, శ్రీదేవి, లక్ష్మి, నవ్య తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు స్థానిక నాయకులు పాల్గొని వరగాని వాసు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

కుత్బుల్లాపూర్ నవంబర్ 4(ప్రజా జ్యోతి) కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 275వ డివిజన్ బండారి లేఔట్ డివిజన్ అధ్యక్షులు వరగాని వాసు జన్మదిన వేడుకలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి హాజరై, ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ, వరగాని వాసు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు మైసిగారి శ్రీనివాస్, బొమ్మ వెంకటేశ్వర రెడ్డి, రాష్ట్ర మహిళ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్, రాష్ట్ర మహిళ కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి రఫియా బేగమ్, నిజాంపేట్ సర్కిల్ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇందిరా కడియాల, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రమేష్ బాబు, బిక్కన్ షా, ఆలేటి శ్రీనివాస్, కల్లోజి రవి, రామ్ చందర్ నాయక్, జితేందర్ రెడ్డి, బాల బ్రహ్మచారి, యశోద, శ్రీదేవి, లక్ష్మి, నవ్య తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు స్థానిక నాయకులు పాల్గొని వరగాని వాసు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

హయత్‌నగర్‌లో శంఖం గ్రాండ్ ఘనంగా ప్రారంభోత్సవం!

తెలంగాణ సంప్రదాయ వంటకాలు.. వెరైటీ పులావ్‌లకు ప్రత్యేక చిరునామా

రెస్టారెంట్‌తో పాటు లగ్జరీ గదులు, బాంక్వెట్ హాల్, అవుట్ క్యాటరింగ్ సదుపాయం



అబ్దుల్లాపూర్‌మెట్టు/ నవంబర్ 04 (ప్రజాజ్యోతి): హయత్‌నగర్ వాసులకు సరికొత్త ఆతిథ్య అనుభూతిని అందించేందుకు హోటల్ శంఖం గ్రాండ్ అందుబాటులోకి వచ్చింది. విజయవాడ జాతీయ రహదారిపై తొర్రూరు రోడ్డు సమీపంలో, కరూర్ వైశ్య బ్యాంకు పక్కన, సాయిబాబా ఆలయం సమీపంలో బుధవారం హోటల్ శంఖం గ్రాండ్ ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హోటల్ శంఖం గ్రాండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం. శివకుమార్ మాట్లాడుతూ.. హయత్‌నగర్ ప్రాంతంలో తమ హోటల్‌ను ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. వినియోగదారుల అభిరుచులు, ఆహార ప్రియుల ఆకాంక్షలకు అనుగుణంగా నాణ్యమైన ఆహారాన్ని, మెరుగైన ఆతిథ్య సేవలను అందించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు.

తెలంగాణ అసలైన రుచులకు పెద్దపీట

తెలంగాణ సంప్రదాయ వంటకాలను అసలైన రుచులతో అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు శివకుమార్ చేసినట్లు తెలిపారు. వివాహాలు, శుభకార్యాలు, ప్రత్యేక వేడుకలు, ఇతర కార్యక్రమాలకు అవసరమైన అవుట్‌డోర్ క్యాటరింగ్ సేవలు కూడా అందుబాటులో ఉన్నాయని చెప్పారు. కస్టమర్లు కోరుకున్న విధంగా, వారి అభిరుచులకు అనుగుణంగా వంటకాలను సిద్ధం చేసి అందించేందుకు తమ సంస్థ సిద్ధంగా ఉందని తెలిపారు. హయత్‌నగర్‌తో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు, ఆహార ప్రియులు హోటల్ శంఖం గ్రాండ్ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్ని రకాల ఫుడ్ ఐటమ్స్ పై 30 శాతం డిస్కౌంట్ ఇవ్వడం జరుగుతుందని, ఈ ఆఫర్ మరో 10 రోజులు కొనసాగుతుందని ఈ సందర్భంగా ఎం. శివకుమార్ విజ్ఞప్తి చేశారు.

ఒకే చోట అన్ని సదుపాయాలు

రుచికరమైన భోజనానికి మాత్రమే పరిమితం కాకుండా వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా రెస్టారెంట్, లగ్జరీ గదులు, బాంక్వెట్ హాల్ వంటి సదుపాయాలను ఏర్పాటు చేశారు.

అంతర్జాతీయ కరాటే పోటీల్లో చేవెళ్ల విద్యార్థుల ప్రతిభ

అంతర్జాతీయ టోర్నీలో పతకాల పంట

గ్రాండ్ ఛాంపియన్‌గా అశోక్



చేవెళ్ల నవంబర్ 04(ప్రజా జ్యోతి): బొంబాయిలో నిర్వహించిన అంతర్జాతీయ కరాటే టోర్నమెంట్‌లో చేవెళ్లకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. వివిధ విభాగాల్లో పోటీపడి పతకాలు సాధించారు. కటా విభాగంలో అశోక్ గ్రాండ్ ఛాంపియన్ షిప్‌ను కైవసం చేసుకున్నాడు. సుమారు 10 దేశాలకు చెందిన క్రీడాకారులతో పాటు దాదాపు 3 వేల మంది ఈ పోటీల్లో పాల్గొన్నారు. అండర్-6 నుంచి అండర్-18 వరకు కటా, ఫైట్ విభాగాల్లో పోటీలు నిర్వహించారు. శ్రీలంక, బంగ్లాదేశ్, ఆస్ట్రేలియా, నేపాల్, జపాన్, చైనా, ఇంగ్లండ్, రష్యా, ఇండోనేషియా తదితర దేశాల క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నారు. కరాటే మాస్టర్ కృష్ణ (సెన్సై) ఆధ్వర్యంలో జపాన్ షోటోకాన్ అసోసియేషన్ తరఫున చేవెళ్ల విద్యార్థులు బరిలోకి దిగారు. కటా విభాగంలో సిద్ధూ, అశోక్ ప్రథమ స్థానాలు సాధించగా.. అశోక్ గ్రాండ్ ఛాంపియన్‌గా నిలిచాడు. మణి, దీక్షిత్, సాత్విక్, కౌశిక్, రోహన్ ద్వితీయ స్థానాలు పొందారు. ఫైట్ విభాగంలో సాత్విక్ అండర్-12లో, దీక్షిత్, కౌశిక్ అండర్-12లో, రోహన్ అండర్-6 విభాగంలో ప్రతిభ చూపారు. గౌతమ్ కుమార్ అండర్-10 విభాగంలో, మల్లికార్జున (39) సీనియర్ సిటిజన్ విభాగంలో తృతీయ స్థానాలు సాధించి కాంస్య పతకాలు అందుకున్నారు. విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో రాణించడంపై కరాటే మాస్టర్ కృష్ణ, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. విజేతలను అభినందించారు.

ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి

న్యాయపోరాటంతో రూ.1.50 లక్షల కోట్ల విలువైన భూముల పరిరక్షణ

ప్రజా అవసరాలకే స్వాధీనం చేసుకున్న భూముల వినియోగం: మాజీ కౌన్సిలర్ గ్యారాల శ్రీనివాస్ గౌడ్

అబ్దుల్లాపూర్ మెట్టు/ నవంబర్ 04 (ప్రజా జ్యోతి): ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్న అక్రమార్కులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోందని పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్, జీఎస్ సేవా సమితి చైర్మన్ గ్యారాల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ప్రభుత్వ భూమి అంటే ప్రజల ఆస్తి అని, భావితరాల భవిష్యత్తుకు అది పునాది అని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.1.50 లక్షల కోట్లకు పైగా విలువైన ప్రభుత్వ భూములను రక్షించడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో ఎక్కడ ప్రభుత్వ భూములు కబ్జాలకు గురైనా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా చట్టపరమైన చర్యలు చేపడుతూ న్యాయపోరాటం చేస్తోందన్నారు. అక్రమంగా ఆక్రమించిన భూములను గుర్తించి, వాటిపై న్యాయపరమైన పోరాటం సాగిస్తూ తిరిగి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకువచ్చేందుకు చర్యలు చేపడుతోందని వివరించారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడటంలో రాజీ పడకుండా ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని కొనియాడారు.

ప్రజా సంక్షేమానికి భూముల వినియోగం

కబ్జాదారుల చెర నుంచి విముక్తి కల్పించిన ప్రభుత్వ భూములను కేవలం రికార్డుల్లో ప్రభుత్వ ఆస్తులుగా ఉంచడమే కాకుండా, ప్రజలకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూర్చేలా వినియోగించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోందని గ్యారాల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, ప్రభుత్వ విద్యాసంస్థల ఏర్పాటు, ప్రజా అభివృద్ధి కార్యక్రమాలు, సాగునీటి ప్రాజెక్టుల అవసరాలకు ఈ భూములను వినియోగించడం ద్వారా సమాజంలోని అన్ని వర్గాలకు మేలు జరుగుతుందన్నారు.

ప్రభుత్వ భూముల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

ప్రభుత్వ భూములు కొందరి స్వార్థ ప్రయోజనాలకు కబ్జా కాకుండా కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని ఆయన అన్నారు. ప్రభుత్వ భూములను రక్షించడం ద్వారా ప్రజాధనాన్ని



కాపాడటమే కాకుండా భవిష్యత్తు తరాలకు విలువైన ఆస్తిని అందించినట్లవుతుందని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి, సామాజిక న్యాయం లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపడుతున్న భూ పరిరక్షణ చర్యలకు ప్రజలందరూ సహకరించాలని గ్యారాల శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు.

ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు స్థలం కేటాయించాలి

మంత్రి శ్రీధర్ బాబును కోరిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్,నవంబర్ 04, (ప్రజాజ్యోతి): ఉప్పల్ నియోజకవర్గంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని మంజూరు చేయాలని కోరుతూ ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబును ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కలిసి వినతిపత్రం అందజేశారు. ఉప్పల్ నియోజకవర్గం లో ఉన్న విద్యార్థులకు ఉన్నత విద్యను మరింత చేరువ చేయడంతో పాటు, పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు స్థానికంగానే డిగ్రీ విద్యను అభ్యసించే అవకాశం కల్పించేందుకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు ఎంతో అవసరమని ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వ పాఠశాలలో (6) ఆరు సంవత్సరముల నుండి కళాశాల నడుస్తుంది అని విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని త్వరితగతిన కేటాయించి, కళాశాల ఏర్పాటుకు సహకరించాలని మంత్రి శ్రీధర్ బాబును ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు.

కాప్రా, ఉప్పల్‌లో నూతన తహసిల్దార్ కార్యాలయాల నిర్మాణం,

కాప్రాలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి సొంత భవనం,

ఉప్పల్ భగాయత్‌లో ఇందిరమ్మ టవర్స్ నిర్మించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.

ఉప్పల్, నవంబర్ 04, (ప్రజాజ్యోతి): ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజలకు మెరుగైన ప్రభుత్వ సేవలు అందించడమే లక్ష్యంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కలిసి పలు కీలక విజ్ఞప్తులు చేశారు. ఈ సందర్భంగా కాప్రా, ఉప్పల్ ప్రాంతాల్లో ప్రస్తుతం కొనసాగుతున్న ఎమ్మార్వో కార్యాలయాలు చాలా సంవత్సరాల క్రితం నిర్మించిన పాత భవనాల్లో ఉండటంతో, వాటి స్థానంలో ఆధునిక సౌకర్యాలతో కూడిన నూతన ఎమ్మార్వో కార్యాలయ భవనాలను నిర్మించాలని కోరారు. అదేవిధంగా కాప్రా ప్రాంతంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ప్రస్తుతం అద్దె భవనంలో కొనసాగుతున్నందున ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల సౌకర్యార్థం కాప్రాలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి సొంత భవనం నిర్మించి శాశ్వత కార్యాలయం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఉప్పల్ భగాయత్‌లో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం చేపట్టాలని, ఇందుకోసం అవసరమైన స్థలాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి ని కోరారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేసిన విజ్ఞప్తులపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి సంబంధించి రేపటి లోగా ఎం ఆర్ ఓ ద్వారా స్థల పరిశీలన చేయిస్తామని హామీ ఇచ్చారు. ఉప్పల్ నియోజకవర్గంలో ప్రభుత్వ కార్యాలయాలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం, ప్రజలకు పరిపాలనా



సేవలను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ఈ ప్రతిపాదనలను మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ట్రాఫిక్ సీఐ రాఘవేందర్

నూతన సీఐని కలిసిన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు



చేవెళ్ల, నవంబర్ 04 (ప్రజాజ్యోతి): రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని చేవెళ్ల ట్రాఫిక్ సీఐ రాఘవేందర్ సూచించారు. ట్రాఫిక్ నిబంధనల పట్ల నిర్లక్ష్యం ప్రాణాల మీదకు తెస్తుందని, వాహనదారులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ రోడ్డు భద్రతకు ప్రాధాన్యమివ్వాలని పేర్కొన్నారు. చేవెళ్ల ట్రాఫిక్ సీఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రాఘవేందర్‌ను మంగళవారం ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సీఐ రాఘవేందర్ మాట్లాడుతూ.. ట్రాఫిక్ నియమాల అమలులో ప్రజల సహకారం ఎంతో అవసరమని, హెల్మెట్ ధరించడం, సీట్‌బెల్ట్ పెట్టుకోవడం, వేగ నియంత్రణ పాటించడం వంటి జాగ్రత్తలతో ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బేగరి ప్రభాకర్, జిల్లా కోశాధికారి ఎంజాల వినోద్, జిల్లా ఉపాధ్యక్షుడు తెరుపల్లి ప్రవీణ్, చేవెళ్ల మండల అధ్యక్షుడు మల్లెపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు కావలి గణేష్, సంఘం పెద్దలు కావలి సత్యనారాయణ, మహమ్మద్ షరీఫ్, సున్నపు నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రులందరూ..తమ ఓటు నమోదు చేసుకోవాలి

ప్రజాస్వామ్యంలో విద్యావంతులు, మేధావుల భాగస్వామ్యం కీలకం త్వరలో రాష్ట్రంలో 2 గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు డిగ్రీ లేదా ఆపై విద్య పూర్తి చేసిన పట్టభద్రులందరు తప్పక తమ ఓటు నమోదు చేసుకోవాలి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జూటూరు కీర్తిరెడ్డి పిలుపు పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కీర్తిరెడ్డి ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ లో మీజ ఓటరు ఎన్‌రోల్మెంట్ ప్రక్రియ పట్టభద్రుల "ఓటు కేవలం ఓటు మాత్రమే కాదు.. రేపటి మన రాష్ట్ర భవిష్యత్తును మార్చే శక్తివంతమైన ఆయుధమవ్వాలన్నారు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జూటూరు కీర్తిరెడ్డి. రాష్ట్రంలో త్వరలో జరగనున్న రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులందరూ తమ ఓటు హక్కును తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారామె. పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ పరిధిలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియనువేగవంతం చేశారామె. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టీమ్ తో కలిసి పలు ఆఫీసులలో పనిచేస్తున్న గ్రాడ్యుయేట్స్ ను కలుస్తూ ఓటు నమోదు చేయించారు. ఈసందర్భంగా కీర్తిరెడ్డి మాట్లాడుతూ.. ఈ దేశ భవిష్యత్తు విద్యావంతులు, యువత చేతుల్లోనే ఉందనీ... అది మారాలన్నా... రాష్ట్ర అభివృద్ధికి దోహదపడే సమగ్ర చట్టాలు రూపొందించాలన్నా, మంచి ప్రజాప్రతినిధులను ఎన్నుకోవడంలో విద్యావంతులు, మేధావులు పాత్రఅవసరమన్నారు. శాసనమండలి వంటి ఎగువ సభలో ప్రజా సమస్యలకు, ముఖ్యంగా విద్యావంతులు, పట్టభద్రుల అభిప్రాయాలకు తగిన ప్రాధాన్యత లభించాలన్నారు. అది సాధ్యమవ్వాలంటే ఉమ్మడి హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాలతో పాటు ఉమ్మడి వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాల పరిధిలో రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హులైన పట్టభద్రులందరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.



సెంట్ భూమి రక్షించిన దాఖలు శూన్యం

"తాశీలీ"ద్వార్లు
'ఫీల్డ్ వర్క్ నిల్ 'పైసలు ఫుల్'
"అమ్యమ్యాల"ఆర్ ఐ లు
ఫిర్యాదు చేసిన చెవిన ఎక్కించుకోరు
10సంవత్సరాల నుంచి ప్రభుత్వ భూములు పలాయనమే
భూ రక్షకులే భక్షకులైనా వైనం
వందల ఎకరాల ప్రభుత్వ భూములు హంపట్
స్థానిక ఎమ్మెల్యేల సంగతి చెప్పనవసరం లేదు
రాజే భక్షకుడు అయితే రాజ్యం ఆకలితో పస్తులే
ప్రభుత్వానికి, ప్రజలకు "వారధులు" సైతం వాదేసుకున్నారు
సర్వే నెంబర్ 57,221,374 లో అన్ని అక్రమాలే
ఒక్క సర్వే నెంబర్లోనే 304 ఎకరాలు మాయం
"ప్రజాజ్యోతి" దిన పత్రిక కథనానికి స్పందన
హైడ్రా ఆగమనం
సుమారు 10 నుండి 15 ఎకరాలకు రక్షణ









పరికి చెరువు చుట్టూ హైడ్రా కంచ

కుత్బుల్లాపూర్ బ్యూరో నవంబర్ 4(ప్రజాజ్యోతి): తాహసీల్దార్ అనే పేరు చెబితేనే "తాశీలీ" అన్న రీతిగా మారిపోయింది తెలంగాణ రాష్ట్రం. గత ప్రభుత్వం నుండి నేటి వరకు తహశీల్దార్లు రక్షించిన ప్రభుత్వ భూములు వేళ్ళమీద లెక్కలు వేయవచ్చు. వాళ్ళ లాభాక్షణ కారణంగా వేలా ఎకరాల భూములను,భవిష్యత్తు తరాల అవసరాలకు ప్రభుత్వ భూములు లేకుండా చేశారు. కండ్లున్న చూడలేని దయనీయ స్థితిలో ప్రభుత్వ అధికారులు విధులు కొనసాగిస్తున్నారు. "తిలాపాపం తలపిడికేడు" అన్న చందంలా పాలకులు, అధికారుల వ్యవహార శైలి ఆచ్చర్యాన్ని, రోతని కలిగిస్తుంది. ప్రభుత్వ భూములు కాపాడండి అని ఫిర్యాదులు చేస్తే ఫిర్యాదు దారులను పిచ్చొల్లలగా చూస్తుంటే కంపరం కలిగిస్తుంది వాళ్ళ విధులు. ఎవరికోసం ఉద్యోగం చేస్తున్నారో, దేన్నీ కాపాడడం కోసం విధులు నిర్వహిస్తున్నారో, ఎవరిని ప్రసన్నం చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారో తెలియని అయోమయంలో కొలువును కొనసాగిస్తున్నారు.

ప్రభుత్వ భూముల పరిరక్షణలో రెవెన్యూ యంత్రాంగం విఫలమవుతోందా? ఆక్రమణలపై ఫిర్యాదులు చేసినా అధికారులు ఎందుకు స్పందించడం లేదు? ప్రజా ఆస్తులను కాపాడాల్సిన వారే నిర్లక్ష్యం వహిస్తున్నారనే ఆరోపణలకు సమాధానం చెప్పేదెవరు? తెలంగాణలో ప్రభుత్వ భూముల పరిరక్షణపై ఈ ప్రశ్నలు ఇప్పుడు కీలకంగా మారుతున్నాయి. సర్వే నంబర్లు 57, 221, 374 పరిధిలో అక్రమాలు జరిగాయనే ఆరోపణలు, ఒక్క సర్వే నంబర్లోనే 304 ఎకరాల భూమి మాయమైనట్లు వస్తున్న సమాచారం సమగ్ర విచారణ ఆవశ్యకతను చాటుతున్నాయి.

పదేళ్లుగా కొనసాగుతున్న భూముల బాగోతం?

గత ప్రభుత్వ కాలం నుంచి నేటి వరకు ప్రభుత్వ భూములను కాపాడేందుకు అధికారులు తీసుకున్న చర్యలపై సమీక్ష జరగాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమవుతున్నాయనే ఫిర్యాదులు వస్తున్నప్పటికీ, వాటిని అడ్డుకునేందుకు క్షేత్రస్థాయిలో ఎలాంటి చర్యలు చేపట్టారు? ఆక్రమణలకు గురైన భూములను గుర్తించి తిరిగి స్వాధీనం చేసుకున్నది ఎంత? ఇంకా ఆక్రమణల్లో ఉన్న ప్రభుత్వ భూముల విస్తీర్ణం ఎంత?

ప్రభుత్వ భూములు భవిష్యత్తు తరాల అవసరాలకు ఉపయోగపడాల్సిన ప్రజా ఆస్తులు. అలాంటి భూములు అక్రమాల బారిన పడుతున్నాయనే ఆరోపణలు వస్తున్నప్పుడు సంబంధిత అధికారులు అప్రమత్తం కావాల్సిన అవసరం ఉంది. క్షేత్రస్థాయిలో పరిశీలనలు జరుగుతున్నాయా? ఆక్రమణలను గుర్తించే వ్యవస్థ సమర్థంగా పనిచేస్తోందా? అన్న ప్రశ్నలకు సమాధానాలు రావాల్సి ఉంది.

'ఫీల్డ్ వర్క్ నిల్.. పైసలు ఫుల్!'

ప్రభుత్వ భూముల పరిరక్షణలో కొందరు రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. మరికొన్ని సందర్భాల్లో అక్రమాలకు సహకారం అందుతోందనే ఆరోపణలు కోకొల్లలు. ఫిర్యాదులు అందిన ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు అంటేనే అర్థం చేసుకోవొచ్చు.ఈ ఆరోపణలపై అధికారిక విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాల్సిన అవసరం ఉంది. క్షేత్రస్థాయిలో భూములను పరిశీలించాల్సిన అధికారులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తున్నారా? ప్రభుత్వ భూముల రికార్డులను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తున్నారా? ఆక్రమణల సమాచారం అందినప్పుడు వెంటనే స్పందిస్తున్నారా? విధి నిర్వహణలో నిర్లక్ష్యం లేదా అవినీతి జరిగినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకుంటున్నారా? అనే ఈ ప్రశ్నలకు సమాధానమే కరువు.

ఫిర్యాదులు బుట్టదాఖలా? ప్రజల గోడు వినేదెవరు?

ప్రభుత్వ భూములను కాపాడాలని అధికారులకు ఫిర్యాదులు చేస్తున్న ప్రజల విజ్ఞప్తులకు స్పందన లభించడం లేదనే ఆరోపణలు ఆందోళనలను కలిగిస్తున్నాయి. ఫిర్యాదుదారులు సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన తర్వాత విచారణ జరుగుతోందా? ఫిర్యాదులపై తీసుకున్న చర్యల వివరాలను వారికి తెలియజేస్తున్నారా? లేక దరఖాస్తులు కార్యాలయాలకే పరిమితమవుతున్నాయా?ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం కీలకం. అలాంటి వారితో గౌరవంగా మసలుకోకుండా పిచ్చోళ్ళలాగా చూస్తున్నారు అంటే వారి సభ్యత సంస్కారాలకు జేజేలు చెప్పాల్సిందే. ఆక్రమణలను గుర్తించి అధికారులకు సమాచారం అందించే వారిని ప్రోత్సహించాల్సింది పోయి, వారి ఫిర్యాదులను నిర్లక్ష్యం చేస్తున్నారనే ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి. ఫిర్యాదులను ఎవరికి ఇస్తే సమస్య పరిష్కారం అవుతుందో రెవెన్యూ అధికారులే తెలపాలి.

సర్వే నంబర్లు 57, 221, 374పై దృష్టియేది

ఈ మూడు సర్వే నంబర్ల పరిధిలో ప్రభుత్వ భూములకు సంబంధించి అక్రమాలు జరిగాయనే ఆరోపణలపై సమగ్ర విచారణ చేపట్టాలి. ముఖ్యంగా, ఒక్క సర్వే నంబర్లోనే 304 ఎకరాల భూమి మాయమైనట్లు ప్రజల నుండి వినిపిస్తున్న ఆరోపణలపై అధికారులు స్పష్టత ఇవ్వాలి. అసలు రెవెన్యూ రికార్డుల ప్రకారం ఆయా సర్వే నంబర్లలో ఎంత భూమి ఉంది? ప్రస్తుతం క్షేత్రస్థాయిలో ఎంత విస్తీర్ణం అందుబాటులో ఉంది? భూముల యాజమాన్య రికార్డుల్లో మార్పులు జరిగాయా? పట్టాలు, మ్యుటేషన్లు, ఇతర నమోదు ప్రక్రియల్లో ఏవైనా అక్రమాలు చోటుచేసుకున్నాయా? ప్రభుత్వ భూములు ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలోకి వెళ్లాయా?వీటిపైనా అసలు అధికార్లకు అవగాహనా ఉందా అనేదే కోట్ల ప్రశ్న ?

భూ రక్షకులే భక్షకులైతే.. భూములకు రక్షణ ఎక్కడ?

ప్రభుత్వ భూములను కాపాడాల్సిన అధికారులపైనే అక్రమాలకు సహకరిస్తున్నారనే ఆరోపణలు రావడం తీవ్రంగా పరిగణించాల్సిన విషయం. భూముల పరిరక్షణలో నిర్లక్ష్యం వహించినా, రికార్డుల మార్పుల్లో అక్రమాలు జరిగినా, ఆక్రమణలను చూసీచూడనట్లు వ్యవహరించినా సంబంధిత అధికారుల బాధ్యతను నిర్ధారించాలి.

స్థానిక ప్రజాప్రతినిధుల పర్యవేక్షణ ఎంతవరకు ఉంది? ప్రభుత్వ భూముల ఆక్రమణలపై వారు అధికారులను ప్రశ్నిస్తున్నారా? రాజకీయ ఒత్తిళ్లు లేదా పలుకుబడి కారణంగా చర్యలు నిలిచిపోతున్నాయనే ఆరోపణలు ఉంటే వాటిపై విచారణ జరగాలి. అయితే, ఎవరిపైనైనా ఆరోపణలు వచ్చినప్పుడు ఆధారాలతోనే నిజానిజాలను నిర్ధారించాలి.

ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులు ఎక్కడ?

ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులుగా ఉండాల్సిన "నాలుగో పిల్లారే" అధికారులతో,అక్రమార్కులతో చెట్టపట్టాలు వేస్తుంటే ఇంకా ప్రజల ఆస్తులను పరిరక్షించేది ఎవరు సమాజంలో? ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించాలి.అదే సమయంలో ప్రభుత్వ భూములను పరిరక్షించడం వారి విధుల్లో ప్రధానమైనది. ఫిర్యాదులకు స్పందన లేకపోతే, ఆక్రమణలపై చర్యలు కనిపించకపోతే, ప్రజలు ఎవరిని ఆశ్రయించాలి?ప్రభుత్వ భూముల ఆక్రమణలపై వార్తలు రాయడం ఒక ఎత్తు వాటిని కాపాడటానికి ప్రజల మద్దతును కూడా సమీకరించి ఆస్తుల పరిరక్షణకు పాటుపడాల్సిన అవసరం ఉంది.

పాలకులు స్పందించాలి.. ప్రభుత్వ భూములను కాపాడాలి

ప్రభుత్వ భూములు ఎవరి వ్యక్తిగత ఆస్తులు కావు. అవి ప్రజల సంపద. భవిష్యత్తు తరాలకు అవసరమైన ఈ భూములను కాపాడాల్సిన బాధ్యత పాలకులతో పాటు రెవెన్యూ యంత్రాంగంపైనా ఉంది. సర్వే నంబర్లు 57, 221, 374పై సమగ్ర విచారణ జరిపి, 304 ఎకరాలకు సంబంధించిన ఆరోపణలపై వాస్తవాలను వెల్లడించాలి. ప్రభుత్వ భూముల ఆక్రమణలపై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి, ఆక్రమణలు నిర్ధారణ అయితే చట్టప్రకారం తొలగింపు చర్యలు చేపట్టాలి. విధి నిర్వహణలో నిర్లక్ష్యం విడి, అక్రమాలకు పాల్పడినట్లు తేలిన అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలి.

"రాజే భక్షకుడైతే రాజ్యం ఆకలితో పస్తులే" అన్న సామెతను గుర్తుచేసే పరిస్థితులు ప్రభుత్వ భూముల పరిరక్షణలో తలెత్తకూడదు. ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన వ్యవస్థ ప్రజలకు జవాబుదారీగా ఉండాలి. మాటలకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకున్నప్పుడే ప్రభుత్వ భూములకు నిజమైన రక్షణ లభిస్తుంది.

ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, ప్రభుత్వ భూముల పరిరక్షణపై సమగ్ర విచారణకు ఆదేశిస్తారా? లేక ప్రజా ఆస్తుల పరిరక్షణ ప్రశ్నగానే మిగిలిపోతుందా? అన్నది వేచి చూడాలి.

అక్టోబర్ 28 ప్రజా జ్యోతి దిన పత్రికలో వెలువడిన "పరికి చెరువు పై ఆక్రమణల పంజా"కథనానికి హైడ్రా అధికారులు స్పందించారు. హైడ్రా సిఐ పరశురాం ఆధ్వర్యంలో బుధవారం తెల్లవారు జామునుండి చెరువు చుట్టూ కంచ వేయడం ప్రారంభించారు. స్థానికులు అక్కడక్కడా కొంత అడ్డుపడటంతో కొంత గలాటా జరగటంతో పూర్తిస్థాయిలో కంచె వేయలేకపోయారు. స్థానికులు హైకోర్టును ఆశ్రయించి లంచు మోషన్ లో పిటిషన్ దాఖలు చేయడంతో కోర్టు వారికీ సానుకూలంగా స్పందిస్తూ,ప్రస్తుతం చర్యలను నిలపాలని సూచించినట్లు సమాచారం. ఏదేమైనా ప్రభుత్వ స్థలాలను కాపాడటంలో హైడ్రా చర్యలు మాత్రం అభినందనీయం అని పలువురు కొనియాడుతున్నారు. రెండు దపాలు రాష్ట్రాన్ని పాలించిన ముఖ్యమంత్రికి, మంత్రులకే ,సొంతఇండ్లు లేవనుకున్నాం ..ఆచ్చర్యకరమైన విషయం ఒకటి కొత్తగా వెలుగులోకి వచ్చింది..దాని గురించి "ప్రజాజ్యోతి"దిన పత్రిక రేపటి సంచికలో యధాతదం..

అల్వాల్‌లో తోట లక్ష్మీకాంతరెడ్డి జన్మదిన వేడుకలు.. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ శ్రేణులు



అల్వాల్ నవంబర్ 3 (ప్రజా జ్యోతి) మల్కాజిగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ తోట లక్ష్మీకాంతరెడ్డి జన్మదిన వేడుకలను అల్వాల్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. భూదేవి నగర్, సుభాష్ నగర్, వెంకట్రావుపేట తదితర ప్రాంతాల్లో ఆయా డివిజన్ల అధ్యక్షుల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు జరిగాయి.190వ డివిజన్ తుర్కపల్లి అధ్యక్షుడు నరేందర్ రెడ్డి (లడ్డు రెడ్డి) ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు తోట లక్ష్మీకాంతరెడ్డి తనయుడు తోట శివాన్ష రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు తోట లక్ష్మీకాంతరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దిడ్ల స్వామి, ప్రసాద్, సందీప్ రెడ్డి, శ్రీనివాసరావు, సుధాకర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, సాయికిరణ్, అలోక్, బబ్లు, రమేష్‌తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

మూసిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

ఉప్పల్, నవంబర్ 04, (ప్రజాజ్యోతి): ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల మూసీ వాగును శుభ్రం చేస్తున్న జిహెచ్ఎంసి కార్మికులు నీటిలో తేలుతున్న గుర్తుతెలియని పురుషుడి మృతదేహం గురించి పెట్రోలింగ్ పోలీసులకు తెలియజేశారు. వారు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని, నీలి రంగు టీ-షర్టు బూడిద రంగు షార్ట్ ధరించి ఉన్న సుమారు 45 ఏళ్ల పురుషుడి మృతదేహాన్ని కనుగొన్నారు. మృతుడు ముస్లిం సమాజానికి చెందినవాడిలా కనిపించాడు. ఎల్ఎన్ కాలనీ స్థానిక నివాసితులను విచారించినప్పటికీ, మృతుడి గుర్తింపు నిర్ధారించబడలేదు. తదనంతరం, మృతదేహాన్ని భద్రపరచడం తదుపరి చట్టపరమైన చర్యల కోసం గాంధీ ఆసుపత్రి మార్చురీకి తరలించారు.



డ్రగ్స్,సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

కొత్తూరు సిఐ నాగార్జున రెడ్డి

కొత్తూరు నవంబర్ 04 (ప్రజా జ్యోతి) డ్రగ్స్,సైబర్ నేరాలపై అవగాహన ఉండాలని కొత్తూరు సిఐ నాగార్జున రెడ్డి అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని నవదుర్గ ఇండస్ట్రీ నందు వలస కార్మికులకు గంజాయి, డ్రగ్స్, మత్తు మందులు,గుట్కాలు పై సీఐ నాగార్జున రెడ్డి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సిఐ నాగార్జున రెడ్డి మాట్లాడుతూ..సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడొద్దని సీఐ సూచించారు.బ్యాంక్ ఖాతా,ఏటీఎం పిన్ నెంబర్లు, ఓటీపీ వివరాలు చెప్పవద్దన్నారు.ఆశచూపిస్తే వాటికి ఆకర్షితులు కావొద్దని సూచించారు.సైబర్ మోసాలకు గురైతే వెంటనే టోల్‌ఫ్రీ నెంబర్ 1930కు కాల్ చేయాలని సూచించారు.వ్యక్తిగత ఫొటోలను డీపీలుగా పెట్టుకోవద్దన్నారు.డ్రైవింగ్ లైసెన్స్ లేనివారు డ్రైవింగ్ చేయవద్దని, ట్రాపిక్ రూల్స్ పాటించాలని సీఐ నాగార్జున రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్ నింపిన 'రంగన్న ఆత్మీయ సమ్మేళనం'..

వేలాదిగా తరలివచ్చిన నియోజకవర్గ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు...
కార్యకర్తలకు భరోసానిచ్చిన ఎంపీ చామల, ఎమ్మెల్యే మల్‌రెడ్డి...
పలుఅంశాలను నేతల ముందు ప్రస్తావించిన మండలస్థాయి నేతలు...
ప్రభుత్వ కార్యక్రమాలు విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచన..
ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టాలని శ్రేణులకు మల్‌రెడ్డి పిలుపు..







ఇబ్రహీంపట్నం నవంబర్ 4 ప్రజాజ్యోతి: ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి బుధవారం నిర్వహించిన 'రంగన్న ఆత్మీయ సమ్మేళనం' కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త జోష్ నింపింది. బొంగ్లూర్ క్రాస్ రోడ్డు వద్ద ప్రమీదా గార్డెన్స్‌లో జరిగిన ఈ సమ్మేళనానికి భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర రోడ్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి , కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు అభిషేక్‌రెడ్డితో పాటు నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు వేలాదిగా తరలివచ్చారు. దప్పులు, డోళ్లతో ఈ సందర్భంగా మల్‌రెడ్డికి కార్యకర్తలు స్వాగతం పలికి, అభిమానాన్ని చాటుకున్నారు.

ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ మండల, నియోజకవర్గస్థాయి నేతలు పలుఅంశాలను లేవనెత్తారు. మల్‌రెడ్డి రంగారెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను కొనియాడారు. మల్‌రెడ్డి గెలుపుతోనే ఇబ్రహీంపట్నం నియోజకవర్గ రూపురేఖలు మారిపోయాయని, కోట్లాది రూపాయల నిధులు గ్రామాలకు వస్తున్నట్లు చెప్పారు. నామినేటెడ్ పదవులు, పలు ఇతర అంశాలను రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ఎంపీ, ఎమ్మెల్యేను ఈ సందర్భంగా వారు కోరారు.

బుల్లెట్ ట్రైన్ సర్వే గుర్తులతో తలకొండపల్లిలో కలకలం






తలకొండపల్లి,నవంబర్ 04 (ప్రజాజ్యోతి): తలకొండపల్లి మండలంలోని రాంపూర్ గ్రామ పంచాయతీకి చెందిన సంగాయిపల్లి గ్రామ నడిబొడ్డున ("+")గుర్తు వేసి మధ్యలో ఎర్ర చుక్క పెట్టి పక్కన ×.+.జ్రూ. 61ూూ అని రాసి ఉండటం చూసి గ్రామస్తులు,చోదకులు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఆశ్చర్యపోతున్నారు.పొద్దున పాలు పోసేటోళ్లు,పొలానికి పోయే రైతులు,అటుగా వెళ్లే వివిధ గ్రామాల ప్రజలలు ఈ గుర్తు దగ్గర ఆగి "ఏందిది,ఎవరు వేసిండ్రు,దేనికి వేసిండ్రు" అని ఒకరినొకరు అడుగుతున్నారు.మండలంలో సంగాయిపల్లి దగ్గర మాత్రమే ఇలా గుర్తు వేశారని,ఇతర ప్రదేశాల్లో వేసిన సింబల్స్ ప్రకారం ఇది బుల్లెట్ ట్రైన్ సర్వే కోసం వేసిన గుర్తు అని సంగాయిపల్లి గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు మండలంలో జోరుగా చర్చించుకుంటున్నారు.మన ఊరి మీదుగా బుల్లెట్ ట్రైన్ పోతే బాగుంటదని కొందరు,మా భూముల పరిస్థితి ఏమవుతుందోనని మరికొందరు మాట్లాడుకుంటున్నారు.యువకులు ఈ గుర్తును సెల్ ఫోన్ లో ఫోటోలు తీసి, సోషల్ మీడియాలో,వాట్సాప్ స్టేటస్ లు పెడుతుంటే,పెద్దవాళ్లు మా ఊరి మీదుగా బుల్లెట్ ట్రైన్ పోతదంటే నమ్మబుద్ధి కావట్లేదు అని ముచ్చటపడుతున్నారు.గుర్తు వేసినంత మాత్రాన భూమి తీసుకున్నట్టు కాదని,ఇది కేవలం కొలతల కోసమే అని విశ్లేషకులు చెబుతున్నారు...

మూసాపేటలో అక్రమాల సామ్రాజ్యం

అక్రమ నిర్మాణాలకు అడ్డూ అదుపూ లేదా?
నిబంధనలు నీళ్లోదిలిన అధికారులు
అధికారుల పర్యవేక్షణ నీరుగారిందా?
ఫిర్యాదులు బుట్టదాఖలైనా వైనం
నిర్మాణదారులకు కొమ్ముకాస్తున్నదెవరు?
కేపీహెచ్‌బీలో పార్కింగ్ కష్టాలు
నిత్యం మంచినీటి కన్నీళ్లు!







కూకట్ పల్లి నవంబర్ 4(ప్రజాజ్యోతి) మూసాపేటలో అక్రమ నిర్మాణాల వ్యవహారం రోజురోజుకూ చిత్రగుప్తుని పాపాల చిట్టాల మారుతోంది. ప్రభుత్వ నిబంధనలు, నిర్మాణ అనుమతులు, అధికారుల పర్యవేక్షణ అన్నీ కేవలం కాగితాలకే పరిమితమయ్యాయా? అన్న అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. కొందరు నిర్మాణదారులు నిబంధనలను తుంగలో తొక్కుతూ ఇష్టారాజ్యంగా నిర్మాణాలు చేపడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నా సంబంధిత అధికారుల నుంచి ఆశించిన స్థాయిలో స్పందన లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన యంత్రాంగం ఎక్కడుంది? ప్రజల ఫిర్యాదులకు విలువ లేదా? అనే ప్రశ్నలు ఇప్పుడు మూసాపేటలో హాట్‌టాపిక్‌గా మారాయి.

అక్రమ నిర్మాణాల జోరు.. అధికారుల మౌనం ఎందుకు?

ఇండ్ల నిర్మాణాలు చేపట్టే వారు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలి. సంబంధిత శాఖల నుంచి అనుమతులు పొందాలి. అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే అధికారులు తక్షణమే స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. మూసాపేటలో మాత్రం పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. అనుమతులు లేకుండానే నిర్మాణ పనులు చేపడుతున్నారనే ఫిర్యాదులు వస్తున్నా క్షేత్రస్థాయిలో తనిఖీలు చేసి చర్యలు తీసుకుంటున్న దాఖలాలు శూన్యం.

అసలు నిర్మాణాలకు అనుమతులు ఉన్నాయా?

ఉంటే వాటి పరిధి ఎంత? నిర్మాణాలు ఆమోదించిన ప్లాన్ ప్రకారమే జరుగుతున్నాయా? అదనపు అంతస్తులు, సెట్‌బ్యాక్‌లు, పార్కింగ్ నిబంధనలు పాటిస్తున్నారా? అన్న అంశాలపై అధికారులు సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది. నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. ఈ వ్యవహారంలో అధికారుల మౌనం ఎందుకు కొనసాగుతోందన్నది అంతుచిక్కని ప్రశ్నగా మారింది.

ఫిర్యాదులు చేస్తే ఫలితం శూన్యం.. ప్రజల గోడు వినిపించదా?

అక్రమ నిర్మాణాలపై స్థానికులు ఫిర్యాదులు చేస్తున్నప్పటికీ వాటిపై సరైన స్పందన లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాలి.ఫిర్యాదులు అందించాలి.సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి. అయినా ఫలితం మాత్రం శూన్యమైతే ప్రజలు ఎవరిని ఆశ్రయించాలి? ఫిర్యాదులను స్వీకరించడం మాత్రమే అధికారుల బాధ్యతా? వాటిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత లేదా? ఒకవేళ ఫిర్యాదులు అందినప్పటికీ చర్యలు తీసుకోకపోతే అందుకు బాధ్యులెవరు? క్షేత్రస్థాయి సిబ్బంది తనిఖీలు చేస్తున్నారా? ఉన్నతాధికారులకు వాస్తవ పరిస్థితులు తెలియజేస్తున్నారా? లేక ఫిర్యాదులు కార్యాలయాల ఫైళ్లలోనే సమాధి అవుతున్నాయా? అన్న ప్రశ్నలకు సంబంధిత అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.

అధికారుల అండదండలున్నాయా?
అక్రమార్కులకు అంత ధైర్యమెక్కడి నుంచి?

నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వస్తున్నా అవి ఆగకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. అధికారుల పర్యవేక్షణ లేకపోవడమా? విధుల నిర్వహణలో నిర్లక్ష్యమా? లేక ఫిర్యాదులపై చర్యలు తీసుకోవడంలో జాప్యమా? అన్న అంశాలపై ఉన్నతాధికారులు దృష్టి సారించాలి.

అక్రమ నిర్మాణాలకు ఎవరైనా సహకరిస్తున్నారా? నిర్మాణదారులకు ఎవరి అండ ఉంది? నిబంధనలు ఉల్లంఘించినా చర్యలు ఉండవన్న ధైర్యం ఎక్కడి నుంచి వస్తోంది? అనే ప్రశ్నలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయి. అయితే ఈ ఆరోపణలపై వాస్తవాలను వెలికితీయాల్సిన బాధ్యత సంబంధిత శాఖలదే. సమగ్ర విచారణ జరిపి నిజానిజాలను ప్రజల ముందుంచాలి.

కేపీహెచ్‌బీలో పార్కింగ్ సమస్య.. రోడ్లే వాహనాల నిలయాలా?

మరోవైపు కేపీహెచ్‌బీ ప్రాంతంలో పార్కింగ్ సమస్య ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. నివాస, వాణిజ్య భవనాలు పెరుగుతున్నా అందుకు అనుగుణంగా పార్కింగ్ సదుపాయాలు ఉన్నాయా? అన్నది ప్రశ్నార్థకంగా మారింది. వాహనాలు నిలిపేందుకు సరైన స్థలం లేక రోడ్లపైనే పార్కింగ్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని స్థానికులు చెబుతున్నారు.

పార్కింగ్ నిబంధనలు పాటించని భవనాలపై తనిఖీలు చేస్తున్నారా? భవనాలకు ఇచ్చిన అనుమతుల్లో పార్కింగ్ స్థలాన్ని ఎలా కేటాయించారు? వాస్తవంగా పార్కింగ్ సదుపాయం అందుబాటులో ఉందా? అన్న విషయాలను అధికారులు పరిశీలించాలి. రోడ్లు ప్రజల రాకపోకల కోసం ఉన్నాయా? లేక భవనాల పార్కింగ్ అవసరాల కోసం ఉన్నాయా? అన్న ప్రశ్నకు అధికారులే సమాధానం చెప్పాలి.

మంచినీటి సమస్యతో ప్రజల సతమతం.. శాశ్వత పరిష్కారం ఎప్పుడు?

అభివృద్ధి పేరుతో భవనాలు పెరుగుతున్నా ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు అందుతున్నాయా? అన్నది మరో కీలక ప్రశ్న. కేపీహెచ్‌బీ ప్రాంతంలో మంచినీటి సమస్య నిత్యం ప్రజలను వేధిస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి కోసం ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని చెబుతున్నారు.ప్రజలకు నిరంతర నీటి సరఫరా కల్పించాల్సిన బాధ్యత సంబంధిత జలమండలి అధికారులపై లేదా? నీటి సరఫరాలో అంతరాయాలకు కారణాలేమిటి? సమస్యను పరిష్కరించేందుకు ఎలాంటి చర్యలు చేపట్టారు? ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. తాత్కాలిక చర్యలతో కాలం వెళ్లదీయకుండా శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించాలి!

మూసాపేటలో అక్రమ నిర్మాణాలపై వస్తున్న ఫిర్యాదులు, కేపీహెచ్‌బీలో పార్కింగ్ సమస్య, మంచినీటి ఇబ్బందులపై సంబంధిత శాఖల ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలి. క్షేత్రస్థాయిలో ప్రత్యేక తనిఖీలు చేపట్టాలి. నిర్మాణ అనుమతులు, ఆమోదిత ప్లాన్లు, వాస్తవ నిర్మాణాలను సరిపోల్చి పరిశీలించాలి. నిబంధనల ఉల్లంఘనలు నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలి.

ప్రజల సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం ప్రదర్శించే అధికారుల పనితీరుపైనా ఉన్నతాధికారులు సమీక్ష నిర్వహించాలి. ప్రభుత్వ నిబంధనలు సామాన్యులకేనా? నిర్మాణదారులకు వర్తించవా? ప్రజలు పన్నులు చెల్లించేది సమస్యలతో సతమతమవ్వడానికేనా? అన్న ప్రశ్నలకు పాలనా యంత్రాంగం సమాధానం చెప్పాలి.

మూసాపేట ప్రజలకు కావాల్సింది హామీలు కాదు.. ఆచరణలో పరిష్కారాలు! అక్రమ నిర్మాణాలపై విచారణ కావాలి.. బాధ్యులపై చర్యలు కావాలి.. కేపీహెచ్‌బీకి పార్కింగ్ సౌకర్యం కావాలి.. ప్రతి ఇంటికీ సరిపడా మంచినీరు కావాలి! ఇప్పటికైనా అధికారులు మేల్కొంటారా? లేక ప్రజల ఫిర్యాదులు ఫైళ్లలోనే మగ్గిపోతాయా? మూసాపేట ప్రజల సమస్యలకు పరిష్కారం చూపేదెవరు?

ఆర్లకుంట తండాలో భక్తి పారవశ్యంతో సాగిన గుడి గుమ్మం కడప పూజ



తలకొండపల్లి,నవంబర్ 04 (ప్రజాజ్యోతి): తలకొండపల్లి మండలంలోని ఆర్లకుంట తండా,గడ్డమీద తండా గ్రామంలో మంగళవారం శ్రీ ఆంజనేయస్వామి గుడి గుమ్మం కడప నిర్మాణ పూజా వేడుకలు కన్నుల పండుగగా నిర్వహించారు. ఉదయం నుంచే గ్రామస్తులు ఆలయం వద్దకు చేరుకుని పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయాన్ని పచ్చని తోరణాలతో,రంగురంగుల లైట్లతో అందంగా అలంకరించారు. పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ఆంజనేయస్వామి ఆలయ దర్వాజా పూజా వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గుడి గుమ్మం కడప నిర్మాణం గ్రామానికి శుభసూచకమని,స్వామి ఆశీస్సులతో గ్రామంలో సుఖశాంతులు,పాడిపంటలు బాగుండాలని గ్రామస్తులు కోరుకున్నారు. మహిళలు,యువకులు,పెద్దలు అందరూ కలిసి పూజలో పాల్గొని ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాణావత్ సరోజ భీంలాల్ నాయక్,డిప్యూటీ సర్పంచ్ శాంతి జాన్యా,వార్డ్ మెంబర్లు,మాజీ సర్పంచ్ ఈశ్వర్ నాయక్,మాజీ వార్డ్ మెంబర్ శ్రీరామ్ నాయక్,గ్రామ పెద్దలు డాక్టర్ హేమ్లాల్ నాయక్,అమృ నాయక్,గుండ్య నాయక్,దాస్య నాయక్,భీంలాల్ నాయక్,రాములు నాయక్,జంప్ల పాండ్య,దశరథం, కిషన్,గోపాల్,గ్రామ యువకులు

బీజేవైఎం తలకొండపల్లి నూతన అధ్యక్షుడిగా ఈసరి బాలకృష్ణ ఎన్నిక



తలకొండపల్లి,నవంబర్ 04 (ప్రజాజ్యోతి): తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన ఈసరి బాలకృష్ణ ముదిరాజ్‌ను మండల బీజేవైఎం నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఈసరి బాలకృష్ణ మాట్లాడుతూ..తనపై నమ్మకం ఉంచి మండల బీజేవైఎం అధ్యక్షుడిగా ఎన్నిక చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆ పదవి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని తెలియజేశారు. ఈ బాధ్యత అప్పగించిన నేషనల్ బీసీ కమిషన్ మాజీ మెంబర్ తల్లోజు ఆచారికి,జిల్లా నాయకులకు,మండల నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మండలంలోని ప్రతి గ్రామంలో బీజేవైఎంను బలోపేతం చేసి,యువతను పార్టీ వైపు ఆకర్షించడమే తన ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. యువత ఎదుర్కొంటున్న విద్య,ఉద్యోగ సమస్యలపై పోరాటం చేస్తానని,గ్రామ గ్రామాన యువజన కమిటీలను ఏర్పాటు చేసి పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని తెలిపారు. పార్టీ ఆదేశాల మేరకు నాయకులు,కార్యకర్తలతో కలిసి పనిచేస్తూ మండలంలో బీజేపీని మరింత బలోపేతం చేస్తానని ఈసరి బాలకృష్ణ ముదిరాజ్ పేర్కొన్నారు.

పట్టభద్రులందరు ఓటు నమోదు చేసుకోవాలి

2023 కు ముందు డిగ్రీ పూర్తి చేసిన అందరూ అర్హులే
వచ్చే ఏడాది జరగనున్న పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సిద్ధమవుదాం
తాండూరు మున్సిపల్ చైర్‌పర్సన్ నీరజ బాల్ రెడ్డి



తాండూరు నవంబర్ 4 ప్రజా జ్యోతి :- వచ్చే ఏడాది జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కును నమోదు చేసుకోవడం కోసం 2023 కు ముందు డిగ్రీ పూర్తి చేసిన పట్టభద్రులతో పాటు, మూడు సంవత్సరాల సమాన అర్హతలు ఉన్న అందరు కూడా ఈ నెల 6 వరకు ఆన్లైన్ ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవాలని తాండూర్ మున్సిపల్ చైర్పర్సన్ నీరజ బాల్ రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ

హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలకు చెందిన పట్టభద్రులు రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకోవడం కోసం అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. భారత రాజ్యాంగం ఓటు హక్కును కల్పించిన విధంగానే మేధావుల సభకు ఎంపిటిసి పట్టబద్రుల ఎమ్మెల్సీ స్థానానికి ఓటు హక్కు పొందడం కోసం డిగ్రీ అర్హత ను నిర్ధారించడం జరిగిందన్నారు. దీంతో ప్రైవేటు పాఠశాలలతో పాటు ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న అందరూ కూడా ఓటు హక్కును పొందడం ఎంతో అవసరం అన్నారు. బుధవారం రోజు పట్టణంలోని అక్షర ఉన్నత పాఠశాల, విశ్వవేద,గంగోత్రి విద్యాలయం, శ్రీ నేతాజీ గురుదేవ్ గురుకుల్, రహ్మానియా, ఫ్రంట్‌లైన్, యునైటెడ్ పబ్లిక్ స్కూల్, మార్నింగ్ స్టార్స్, సెయింట్ మార్క్ ఇంటర్నేషనల్, సెయింట్ మేరీస్ పాఠశాలలకు చెందిన నిర్వాహకులు , ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రజాక్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఆకాశమే హద్దు కాదు.. అంతరిక్షమే లక్ష్యం కావాలి!

శాస్త్రవేత్తలుగా ఎదిగేలా కలలు కనండి
చేవెళ్లలో నాలుగు వేల మంది విద్యార్థులకు శాస్త్రవేత్తల పిలుపు
'స్పేస్ ఆన్ వీల్స్'తో విద్యార్థుల్లో కొత్త ఉత్సాహం







చేవెళ్ల నవంబర్ 04(ప్రజా జ్యోతి): విద్యార్థులు ఆకాశాన్ని చూసి ఆశ్చర్యపోవడమే కాదు.. అంతరిక్షాన్ని అందుకునేలా కలలు కనాలని శాస్త్రవేత్తలు పిలుపునిచ్చారు. చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం అంతరిక్ష విజ్ఞాన అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జాతీయ దూరసంవేదన కేంద్రం, జీడిమెట్ల విభాగం సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి చేవెళ్లతో పాటు పరిసర ప్రాంతాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు, పాఠశాలలకు చెందిన సుమారు నాలుగు వేల మంది విద్యార్థులు హాజరయ్యారు.

ఉపగ్రహాల ఉపయోగాలపై అవగాహన

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థకు చెందిన విద్యార్థులు, ప్రజల్లో విజ్ఞాన అవగాహన కల్పించే విభాగం అధిపతి డా. ఆర్. శ్రీనివాస్ తన బృందంతో కలిసి విద్యార్థులకు అంతరిక్ష పరిశోధనలు, ఉపగ్రహాల పనితీరు, దూరసంవేదన, భూ పరిశీలన వంటి అంశాలను వివరించారు. వ్యవసాయం, వాతావరణ అంచనాలు, ప్రకృతి విపత్తుల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణలో ఉపగ్రహాలు ఏ విధంగా ఉపయోగపడుతున్నాయో తెలియజేశారు. అంతరిక్ష రంగంలో వస్తున్న నూతన ఆవిష్కరణలపై అవగాహన కల్పించారు.

శాస్త్రీయ ఆలోచనలు పెరగాలి

కళాశాల ప్రిన్సిపాల్ డా. సి. కాంచనలత మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మకత, పరిశోధనా ఆసక్తిని పెంపొందిస్తాయని తెలిపారు. విద్యార్థులు విజ్ఞానాన్ని అందిపుచ్చుకొని భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమానికి సహకరించిన జాతీయ దూరసంవేదన కేంద్రం బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమాన్ని డా. ఎన్. విజయలక్ష్మి, శ్రీమతి ఎల్. విష్ణుప్రియ సమన్వయం చేశారు.

డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మీసాల వంశీ

తలకొండపల్లి,నవంబర్ 04 (ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర తొలి ఎస్సీ,ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ ను టిఎస్ఎస్ఓ విద్యార్థి సంఘం ఉద్యమ నాయకుడు మీసాల వంశీ వారి నివాసంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని ప్రస్తుత రాజకీయ పరిణామాలు,సామాజిక పరిస్థితులు,బహుజన వర్గాల అభ్యున్నతి,ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ వర్గాల హక్కులు,సామాజిక న్యాయం,విద్యార్థి యువజన సమస్యలు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా అణగారిన వర్గాలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు,విద్యా,ఉద్యోగ,రాజకీయ రంగాల్లో సమాన అవకాశాలు,కుల వివక్ష నిర్మూలన,సామాజిక సమానత్వం సాధన వంటి అంశాలపై అభిప్రాయాలను పంచుకున్నారు. సమాజంలో అణగారిన వర్గాలకు న్యాయం జరగాలంటే యువతలో సామాజిక చైతన్యం,రాజ్యాంగ అవగాహన,ఐక్యత పెంపొందించాల్సిన అవసరం ఉందని చర్చించారు. ఈ మర్యాదపూర్వక భేటీ ద్వారా అనేక సామాజిక,రాజకీయ అంశాలపై విలువైన అభిప్రాయాలను తెలుసుకోవడం జరిగిందని మీసాల వంశీ తెలిపారు.



రైతుల పట్ల ప్రభుత్వ మొండివైఖరి విడాలి!

రైతుల భూ సమస్యను తక్షణమే పరిష్కరించాలి!!



యాలాల్ నవంబర్ 4 ప్రజా జ్యోతి 10వ రోజుకు చేరిన రైతుల రిలే నిరాహార దీక్షలు -- రైతులకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం. వెంకటయ్య మద్దతు యాలాల్ మండలంలోని ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కోసం భూములు కోల్పోయిన రైతులకు న్యాయమైన పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ రైతులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు నేటికి 10వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం. వెంకటయ్య మద్దతు ప్రకటించి రైతుల పోరాటానికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎం. వెంకటయ్య మాట్లాడుతూ.. రైతుల భూములను తీసుకునే విషయంలో చూపించిన శ్రద్ధ, వారికి న్యాయమైన పరిహారం చెల్లించే విషయంలో ప్రభుత్వం ఎందుకు చూపడం లేదని ప్రశ్నించారు. అభివృద్ధి పేరుతో రైతుల భూములను సేకరించి, వారి కుటుంబాలను నష్టాల్లోకి నెట్టడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు. రైతులు తమ భూములను కోల్పోయి పది రోజులుగా రోడ్డుపై కూర్చొని న్యాయం కోసం పోరాడుతున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్టయినా లేకపోవడం బాధాకరమన్నారు. రైతుల ఆవేదనను అర్థం చేసుకొని సమస్యను పరిష్కరించాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదన్నారు. రైతుల సహనాన్ని చేతకానితనంగా భావించవద్దని, వారి న్యాయమైన డిమాండ్లను పట్టించుకోకుండా కాలయాపన చేస్తే ఆందోళన మరింత ఉధృతమవుతుందని హెచ్చరించారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం రైతులకు న్యాయమైన పరిహారం, పునరావాస ప్రయోజనాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. రైతులకు న్యాయం జరిగే వరకు వ్యవసాయ కార్మిక సంఘం రైతుల పక్షాన నిలబడి పోరాటానికి అండగా ఉంటుందని తెలిపారు.

ఇప్పటికైనా ప్రభుత్వం మొండివైఖరిని విడనాడి, సంబంధిత అధికారులు మరియు ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి రైతులతో చర్చలు జరిపి భూ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రైతుల భూములకు న్యాయం జరిగే వరకు ఈ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యు. బుగ్గప్ప, ఉపాధ్యక్షులు బి. చంద్రయ్య, ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనారిటీ హక్కుల పోరాట సంఘం జిల్లా కన్వీనర్ చంద్రప్ప, వీక్రూ జిల్లా నాయకులు మహేందర్,కే. నర్సిములు,పూలె అంబేద్కర్ సంఘం నాయకులు రఘుపతి,మరియు భూ బాధితులు వెంకటయ్య, బాలరాజ్, వెంకటయ్య, చంద్రమ్మ, బిచ్చమ్మ, సత్యమ్మ, తదితరులు..

మానవ అక్రమ రవాణాపై అప్రమత్తంగా ఉండాలి!

కేజీబీవీలో పోలీసుల అవగాహన కార్యక్రమం





మోమిన్‌పేట్ నవంబర్ 4 (ప్రజా జ్యోతి) వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట్ మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో బుధవారం మోమిన్‌పేట్ పోలీసులు, వికారాబాద్ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మానవ అక్రమ రవాణా, మహిళల భద్రత, బాలల హక్కులు, అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తత వంటి అంశాలపై వివరించారు. ఏదైనా ఆపద ఎదురైతే వెంటనే పోలీసుల సహాయం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జమీందారు వెంకటయ్య, పోలీస్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

సర్పంచ్ సుమ్మి బాయి శ్రీనివాస్



బషీరాబాద్ నవంబర్ 4 ప్రజాజ్యోతి వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలంలోని నంద్యా నాయక్ తండా గ్రామంలో రాథోడ్ రెడ్యా నాయక్ అనారోగ్యంతో అకాల మరణం చెందారు.విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ సుమ్మి బాయ్ శ్రీనివాస్ వెంటనే వారి కుటుంబాన్ని పరామర్శించి, నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపి, కుమారుడు సంతోష్ కు అంత్యక్రియల నిమిత్తం రూ.2500 ఆర్థిక సాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రూపా నాయక్, సంతోష్, గ్రామ పెద్దలు చేవన్ రాములు, నారాయణ, హర్యా నాయక్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ యువతకూ గ్లోబల్ చదువు.

.గ్లోబల్ ఉద్యోగం కల్పించడమే టాస్క్ లక్ష్యం

తెలంగాణ యువతకు గ్లోబల్ అవకాశాలు

బెంగళూరులో టాస్క్ ప్రత్యేక ఆకర్షణ

నైపుణ్యమే భవిష్యత్తు..ఉపాధే లక్ష్యంగా సేవలు అందిస్తాం

టాస్క్ సి.ఈ.ఓ నితిన్ కుమార్ రెడ్డి,టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి





తలకొండపల్లి,నవంబర్ 04 (ప్రజాజ్యోతి): బెంగళూరులో నవంబర్ 3 నుంచి 5వ తేదీ వరకు నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మక బెంగళూరు స్కిల్ సమ్మిట్ 2026లో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి భాగస్వామిగా పాల్గొంది.ఈ జాతీయ స్థాయి సదస్సులో టాస్క్ సి.ఈ.ఓ నితిన్ కుమార్ రెడ్డితో కలిసి టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించారు.ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ..భవిష్యత్ నైపుణ్యాలే యువతకు బలమైన పునాది అని అన్నారు.ప్రస్తుత పోటీ ప్రపంచంలో యువత కేవలం విద్యార్హతలకే పరిమితం కాకుండా పరిశ్రమలకు అవసరమైన ఆధునిక నైపుణ్యాలను అలవర్చుకోవాలన్నారు.ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), ఇండస్ట్రీ 4.0, డీప్ టెక్నాలజీ, గ్రీన్ జాబ్స్ వంటి భవిష్యత్ రంగాల్లో శిక్షణ పొందడం ద్వారా యువతకు విస్తృతమైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు.పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ ఇవ్వాలని, విద్యాసంస్థలు, పరిశ్రమలు, ప్రభుత్వ విభాగాల మధ్య సమన్వయం ఎంతో అవసరమని అన్నారు. కంపెనీలకు ఎలాంటి నైపుణ్యాలు కలిగిన ఉద్యోగులు అవసరమో గుర్తించి, అందుకు అనుగుణంగా యువతకు శిక్షణ అందించాలని, శిక్షణ పూర్తయిన తర్వాత ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ప్లేస్‌మెంట్ ఆధారిత కార్యక్రమాలను మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారు.బెంగళూరు స్కిల్ సమ్మిట్ వంటి వేదికలు వివిధ రాష్ట్రాలు, ప్రముఖ కార్పొరేట్ సంస్థలు, అంతర్జాతీయ నైపుణ్యాభివృద్ధి భాగస్వాములతో అనుసంధానం కావడానికి మంచి అవకాశాన్ని కల్పిస్తాయని అన్నారు. ఇలాంటి సమావేశాల ద్వారా కొత్త ఆలోచనలు, ఆధునిక శిక్షణ విధానాలు, ఉపాధి అవకాశాలను తెలుసుకొని తెలంగాణలో మరింత సమర్థవంతంగా అమలు చేయవచ్చని తెలిపారు.టాస్క్ ద్వారా రాష్ట్రంలోని యువతకు నాణ్యమైన నైపుణ్య శిక్షణ అందించడంతో పాటు ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల యువతకు కూడా ఆధునిక శిక్షణ, మెరుగైన ఉపాధి అవకాశాలు అందుబాటులోకి తీసుకురావాలన్నదే తమ లక్ష్యమని అన్నారు.ఈ సమ్మిట్‌లో వివిధ రాష్ట్రాల ప్రతినిధులు, పారిశ్రామిక వేత్తలు, నైపుణ్యాభివృద్ధి సంస్థల ప్రతినిధులతో టాస్క్ బృందం చర్చలు జరిపింది. భవిష్యత్తులో తెలంగాణలో నూతన శిక్షణ కార్యక్రమాలు ప్రారంభించేందుకు, ఇంటర్న్‌షిప్ మరియు ఉద్యోగ అవకాశాలను పెంచేందుకు పలు సంస్థలతో భాగస్వామ్య ఒప్పందాలపై చర్చించినట్లు తెలిపారు.తెలంగాణ యువత దేశంలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలోనూ పోటీపడేలా తీర్చిదిద్దేందుకు టాస్క్ తన కార్యక్రమాలను మరింత విస్తరిస్తుందని, ప్రభుత్వ సహకారం, పరిశ్రమల భాగస్వామ్యం, విద్యాసంస్థల సమన్వయంతో యువతకు ఉజ్వల భవిష్యత్తు కల్పించేందుకు కృషి చేస్తామని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టాస్క్ సి.ఈ.ఓ నితిన్ కుమార్ రెడ్డి, టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డితో పాటు టాస్క్ ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.

ఎల్ నీనో పై అవగాహన ర్యాలీ





బషీరాబాద్ నవంబర్ 4 ప్రజా జ్యోతి వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల కేంద్రంలో బుధవారం ఎంపీడీవో సంపత్ కుమార్ ఆధ్వర్యంలో మండల కార్యాలయం నుంచి వివేకసంద విగ్రహం పో పోస్ట్ ఆఫీస్ అంబేద్కర్ విగ్రహం ర్యాలీగా నిర్వహించ ఎల్ నీనో పై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంలో ఎంపీడీవో మాట్లాడుతూ నీటి గురించి పొదుపు చేసుకోవడం నల్లాలు బిగించడం విద్యుత్ దీపాలు స్విచ్లు అమర్చడం ప్రతి కుటుంబంలో వృధాగా ఫ్యాన్లు గాని కరెంటును పొదుపుగా వాడుకోవాలి వాటర్ ను కూడా చాలా జాగ్రత్తగా వాడాలని ప్రతి ఎల్ నీనో పై అవగాహన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకటేష్ మహారాజ్ ఎంఈఓ దూస రాములు మిషన్ భగీరథ ఏఈ వెంకటయ్య, కరెంటు ఏఈ, ఉపాధ్యాయులు,నరేష్ ,రాఘవేందర్, మునీర్, వాడు మెంబర్స్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

కల్వకుర్తి నియోజకవర్గంలో పీఏసీఎస్ నియామకాల ప్రక్రియ జోరు


తలకొండపల్లిలో సందిగ్ధత.. చైర్మన్ పదవిపై ఉత్కంఠ?



తలకొండపల్లి)కల్వకుర్తి, నవంబర్ 04 (ప్రజాజ్యోతి): రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గంలో పీఏసీఎస్ నియామకాల ప్రక్రియ జోరు అందుకుంది.ఇందులో భాగంగా మంగళవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జీవో కాపీలను విడుదల చేశారు.కల్వకుర్తి, ఆమనగల్,మాడ్గుల్,వెల్దండ పీఏసీఎస్ చైర్మన్ల నియామకానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయన జీవోలను జారీ చేశారు.నియామకాలు పూర్తి కావడంతో ఆయా మండలాల్లో కార్యకర్తల్లో హర్షం వ్యక్తమవుతోంది .పీఏసీఎస్ లు రైతులకు నేరుగా అనుసంధానమైన వ్యవస్థ, పంట రుణాలు, ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు సకాలంలో అందించడంలో వీటి పాత్ర కీలకంగా ఉంటుంది.అందుకే కొత్త కమిటీల నియామకంపై రైతులు కూడా ఆసక్తిగా చూస్తున్నారు.కొత్తగా నియమితులైన చైర్మన్లు రైతుల సమస్యలను పరిష్కరించడంపై దృష్టి పెట్టాలని,పారదర్శకంగా పని చేయాలని రైతు వర్గాలు కోరుతున్నాయి.గ్రామ స్థాయిలో రైతులకు నమ్మకమైన వ్యవస్థగా పీఏసీఎస్ లు ఉండాలని,ప్రతి రైతుకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని నాయకులు చెబుతున్నారు.కొత్త కమిటీలతో సొసైటీల్లో జవాబుదారీతనం పెరుగుతుందని,రైతులకు సేవలు మరింత వేగంగా అందుతాయని ఆశిస్తున్నారు.అయితే తలకొండపల్లి పీఏసీఎస్ నియామకం మాత్రం ఆలస్యం అవుతున్నట్లు విశ్వసనీయ సమాచారం అందుతోంది.దీంతో తలకొండపల్లిలో సందిగ్ధత నెలకొంది. ఎవరికి చైర్మన్ పదవి దక్కుతుందోనని ఆ మండలంలో రాజకీయ వర్గాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.మిగతా మండలాల్లో జీవోలు వచ్చినా తలకొండపల్లికి ఇంకా రాకపోవడంతో అక్కడ చర్చలు మరింత ఊపందుకున్నాయి.తలకొండపల్లి మండలం రాజకీయంగా ఎప్పుడూ ప్రత్యేకమైనది. గ్రామాల్లో,టీ స్టాళ్లలో,రైతు వేదికల్లో ఎక్కడ చూసినా ఇదే చర్చ నడుస్తోంది.గతంలో 22 ఏళ్లకు పైగా పనిచేస్తున్న కేశవరెడ్డికి మళ్లీ కేటాయించవద్దని రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ నడుస్తోంది.ఇన్నేళ్లు ఒకే వ్యక్తికి అవకాశం ఇచ్చారని,ఇప్పుడు కొత్త ముఖానికి అవకాశం ఇవ్వాలని,యువ నాయకత్వాన్ని ప్రోత్సహించాలని పలువురు కోరుతున్నారు.ఇదే విషయంపై పార్టీ పెద్దలు కూడా ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. మార్పు కోసం కార్యకర్తలు కూడా ఎదురుచూస్తున్నారు.కొత్త నాయకత్వం వస్తేనే సొసైటీలో కొత్త ఆలోచనలు వస్తాయని,రైతుల సమస్యల పరిష్కారానికి కొత్త ఉత్సాహం ఉంటుందని యువ కార్యకర్తలు అభిప్రాయ పడుతున్నారు. ఇదిలా ఉండగా తలకొండపల్లి పీఏసీఎస్ చైర్మన్ నియామకంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు డి.రఘురాములు పేరు తెరపైకి వస్తున్నట్లు తెలుస్తోంది. ఆయనకే అవకాశం ఇచ్చే అవకాశం ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చలు జరుగుతున్నాయి.ఎంపీపీగా ఇప్పటికే మండలంలో ప్రజలకు దగ్గరగా ఉంటూ,అభివృద్ధి పనుల్లో చురుగ్గా పాల్గొంటున్న రఘురాములుకి పీఏసీఎస్ బాధ్యతలు అప్పగిస్తే రైతులకు మరింత మేలు జరుగుతుందని ఆయన అనుచరులు అంటున్నారు. ఆయనకు పదవి దక్కితే తలకొండపల్లి పీఏసీఎస్ లో కొత్త ఉత్సాహం వస్తుందని,రైతులకు మెరుగైన సేవలు అందుతాయని కార్యకర్తలు ఆశిస్తున్నారు.మండలంలోని పలు గ్రామాల్లో కూడా ఆయన పేరు ప్రముఖంగా వినిపిస్తోంది.ఎంపీపీగా ఉన్న అనుభవం, ప్రజలతో ఉన్న సన్నిహిత సంబంధాలు ఆయనకు కలిసి వచ్చే అంశాలుగా చెబుతున్నారు.పీఏసీఎస్ ద్వారా రైతులకు రుణాలు సకాలంలో అందేలా చూస్తారని,ఎరువుల కొరత లేకుండా చూస్తారని నమ్మకం వ్యక్తం చేస్తున్నారు.తలకొండపల్లి జీవో ఎప్పుడు వస్తుందోనని రైతులు,కార్యకర్తలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.త్వరలోనే తలకొండపల్లి నియామకంపై స్పష్టత వచ్చే అవకాశం ఉందని సమాచారం.కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నిర్ణయం కోసం అందరూ వేచి చూస్తున్నారు.

శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి కుటుంబ సభ్యులు





బషీరాబాద్, నవంబర్ 4, ప్రజా జ్యోతి:తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి కుటుంబ సమేతంగా తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా స్వామి వారి కృపతో తన తాండూర్ నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రతి ఇంటా సంతోషంగా వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ప్రార్థించినట్లు ఆయన తెలిపారు.

నల్ల పోచమ్మ దేవాలయములో ద్వితీయ వార్షికోత్సవం

బిజెపి నాయకులు పోతగోని గోపాల్ గౌడ్



ఉప్పల్, నవంబర్ 04, (ప్రజాజ్యోతి): నాచారం ఇందిరానగర్ లోని శ్రీ శ్రీ నల్లపోచమ్మ దేవాలయం ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు బిజెపి సీనియర్ నాయకులు పోతగోని గోపాల్ గౌడ్ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని అభిషేకం జరిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానికులు స్థానిక మహిళలు పాల్గొనడం జరిగింది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

జైలు జీవితం నుంచి కొంత ఉపశమనం

ముగిసిన మూడు రోజుల “ఉల్లాసం”

బహుమతులు అందజేసిన డిజి సౌమ్య మిశ్రా





ముందడుగు (ప్రజాజ్యోతి) తెలంగాణ జైళ్ల శాఖ ఆధ్వర్యంలో చంచల్ గూడ కేంద్ర కారాగారం మరియు హైదరాబాద్ మహిళా ప్రత్యేక కారాగారంలో మూడు రోజుల పాటు నిర్వహించిన “ఉల్లాసం” -- మానసిక ఆరోగ్య పరిరక్షణ కార్యక్రమం నేడు ముగిసింది. ఈ సందర్భంగా ముగింపు కార్యక్రమం మరియు బహుమతుల ప్రదానోత్సవం నిర్వహించారు. తెలంగాణ జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ డా. సౌమ్య మిశ్రా ఆలోచనతో రూపుదిద్దుకున్న ఈ కార్యక్రమం ఖైదీలలో మానసిక ఒత్తిడి, ఆందోళన, ప్రతికూల ఆలోచనలు, స్వీయహాని చేసుకునే ప్రవర్తన మరియు ఆత్మహత్య ఆలోచనలను తగ్గించడంతో పాటు, వారిలో సానుకూల దృక్పథం, మానసిక ప్రశాంతత మరియు భావోద్వేగ సమతుల్యతను పెంపొందించడమే ప్రధాన లక్ష్యంగా ప్రారంభించబడింది. ముగింపు కార్యక్రమంలో డీజీ జైళ్ల వివిధ క్రీడలు మరియు వినోద కార్యక్రమాలలో విజేతలుగా నిలిచిన ఖైదీలకు బహుమతులు అందజేశారు. చంచల్గూడ కేంద్ర కారాగారానికి చెందిన 188 మంది పురుష ఖైదీలు, హైదరాబాద్ మహిళా ప్రత్యేక కారాగారానికి చెందిన 42 మంది మహిళా ఖైదీలు, మొత్తం 230 మంది ఖైదీలు వివిధ పోటీలలో విజేతలుగా నిలిచి బహుమతులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఖైదీలందరి ఉత్సాహభరితమైన భాగస్వామ్యాన్ని, క్రీడాస్ఫూర్తిని, క్రమశిక్షణను మరియు జట్టుగా కలిసిపని చేసే తత్వాన్ని డీజీ జైళ్లు అభినందించారు. గెలుపు కంటే పాల్గొనడం, ఆనందంగా గడపడం ముఖ్యమని ఆమె పేర్కొన్నారు.

ఈ మూడు రోజుల కార్యక్రమంలో పాల్గొన్న ఖైదీలు తమ అనుభవాలను పంచుకుంటూ ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు. వివిధ క్రీడలు, ఆటలు మరియు వినోద కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల తమలోని మానసిక ఒత్తిడి తగ్గిందని, ఉత్సాహం మరియు సంతోషం కలిగాయని, రోజువారీ జైలు జీవితం నుంచి కొంత ఉపశమనం లభించిందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు తమకు మానసిక ప్రశాంతతను కలిగించాయని, తోటి ఖైదీలతో స్నేహపూర్వకంగా మెలిగేందుకు అవకాశం కల్పించాయని పేర్కొన్నారు.

“ఉల్లాసం” కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్రంలోని మిగిలిన జైళ్లకు కూడా విస్తరించనున్నట్లు డీజీ జైళ్లు ప్రకటించారు. తదుపరి కార్యక్రమాన్ని చర్లపల్లి కేంద్ర కారాగారంలో నిర్వహించనున్నట్లు, అనంతరం రాష్ట్రంలోని అన్ని జిల్లా జైళ్లలో నిర్వహిస్తామని తెలిపారు. సంబంధిత సబ్ జైళ్లలోని ఖైదీలకు కూడా ఈ కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం కల్పించనున్నారు. ఈ ముగింపు కార్యక్రమంలో ఐజీలు వై. రాజేష్, ఎన్. మురళీ బాబు, డిఐజీ డా. డి. శ్రీనివాస్, చంచల్ గూడ జైలు సూపరింటెండెంట్ శివకుమార్ గౌడ్, టి. వెంకట లక్ష్మి శ్రీనాథ్, బి. అమరావతి జైళ్ల శాఖ అధికారులు, సిబ్బంది మరియు ట్రెస్టిల్ స్కూల్ ఆఫ్ మ్యూజిక్ ప్రతినిధులు పాల్గొన్నారు.

తలకొండపల్లి కస్తూర్బాలో కలకలం..పిల్లలకు రక్షణేది..?

బాలికల పాఠశాలలో భద్రత మృగ్యం..అధికారులు మేల్కొంటారా..?





తలకొండపల్లి నవంబర్ 04 (ప్రజాజ్యోతి): రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఇప్పుడు తీవ్ర కలకలం రేగింది.పేద కుటుంబాల నుంచి వచ్చి,భవిష్యత్తుపై ఎన్నో ఆశలతో హాస్టల్ లో ఉండి చదువుకుంటున్న బాలికలకు అక్కడ కనీస రక్షణ కూడా లేదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మంగళవారం రాత్రి జరిగిన ఘటనే దీనికి నిదర్శనంగా చెబుతున్నారు.రాత్రి వేళ ఓ విద్యార్థిని పాఠశాల ప్రహరీ గోడ దాటి బయటికి వెళ్లిందని సమాచారం.అంత రాత్రి పూట బాలిక బయటికి వెళ్లినా,యాజమాన్యం పట్టించుకోలేదని,ఎవరూ గమనించలేదని ఆరోపణలు వస్తున్నాయి. ఇది తెలిసిన తల్లిదండ్రులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు.అసలు పాఠశాలలో రాత్రి పూట పర్యవేక్షణ ఎలా జరుగుతోంది..? గేటు దగ్గర కాపలా ఉంటుందా..? సీసీ కెమెరాలు పనిచేస్తున్నాయా..? వార్డెన్ ఎక్కడ ఉంటారు..? అనే ప్రశ్నలు ఇప్పుడు మండల వ్యాప్తంగా వినిపిస్తున్నాయి.బాలికల పాఠశాల అంటేనే ఎంతో జాగ్రత్తగా చూసుకోవాలి,కానీ ఇక్కడ మాత్రం విద్యార్థినులు కాంపౌండ్ బయటికి వెళ్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని,యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. పిల్లలను నమ్మకంతో హాస్టల్ లో ఉంచితే,ఇలా నిర్లక్ష్యం చేస్తే ఎలా అని ప్రశ్నిస్తున్నారు.ఇది ఒక్క రోజు సమస్య కాదని,గత కొంత కాలంగా ఇదే పరిస్థితి కొనసాగుతోందని కొందరు తల్లిదండ్రులు చెబుతున్నారు.పాఠశాలకు వచ్చే చాలా మంది బాలికలు చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన వారేనని,వారి తల్లిదండ్రులు వ్యవసాయం,కూలి పనులు చేసుకుంటూ పిల్లలను కష్టపడి చదివిస్తున్నారు. తమ పిల్లలు సురక్షితంగా ఉంటారనే నమ్మకంతోనే హాస్టల్ లో చేర్పించినట్లు వయా గ్రామాల తల్లిదండ్రులు వాపోతున్నారు.కానీ ఇలాంటి ఘటనలు జరుగుతుంటే,ఆ నమ్మకం సడలుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ ఘటనతో మండలంలోని పలు గ్రామాల్లో తల్లిదండ్రుల్లో భయం పెరిగింది.తమ పిల్లలను పాఠశాలకు పంపాలంటేనే భయంగా ఉందని చెబుతున్నారు.ఒక్కసారి ఏదైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని నిలదీస్తున్నారు.పిల్లల భద్రత కంటే ముఖ్యమైనది ఏదీ లేదని, అధికారులు వెంటనే మేల్కోవాలని కోరుతున్నారు.మరోవైపు మండల ప్రజలు కూడా ఈ విషయంపై తీవ్రంగా స్పందిస్తున్నారు.హాస్టల్ నుండి పరారైన బాలికను తమ తల్లిదండ్రులకు అప్పగించినట్లు కస్తూర్బా గాంధీ పాఠశాల యజమాన్యం తెలిపారు.బాలికల పాఠశాలలో భద్రత లేకపోవడం అనేది చాలా ప్రమాదకరమని,దీన్ని తేలికగా తీసుకోవద్దని అంటున్నారు. యాజమాన్యం తీరుపై ఉన్నతాధికారులు విచారణ జరిపి,బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి,పాఠశాలలో భద్రతా చర్యలు పటిష్టం చేయాలని,ప్రహరీ గోడ ఎత్తు పెంచాలని,రాత్రి పూట కాపలా ఏర్పాటు చేయాలని, సీసీ కెమెరాలు, వార్డెన్ పర్యవేక్షణను గట్టిగా అమలు చేయాలని తల్లిదండ్రులు,మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. బాలికల భద్రత విషయంలో ఇకపై ఏ చిన్న నిర్లక్ష్యం కూడా క్షమించరాదని,యాజమాన్యం తీరుపై ఉన్నతాధికారులు విచారణ జరపాలని కోరుతున్నారు.

నీలా మోసాలు చేయడం మా ఎమ్మెల్యేకు చేతకాదు

ఎమ్మెల్యేపై నిరాధార ఆరోపణలు చేస్తే ఊరుకోం

షాద్ నగర్ కాంగ్రెస్ నేత రఘు నాయక్ హెచ్చరిక

షాద్‌నగర్ అభివృద్ధిని చూసి ఓర్వలేకే విష్ణువర్ధన్ రెడ్డి అసత్య ప్రచారాలు

ప్రజా సంక్షేమం కోసం పని చేసే ఎమ్మెల్యేపై చవకబారు విమర్శలా?

విష్ణువర్ధన్ రెడ్డి వ్యాఖ్యలకు గిరిజన ఆదివాసీ రాష్ట్ర కోఆర్డినేటర్ రఘు నాయక్ ఆగ్రహం

పాలమూరు సొంత రాజకీయ కుంపటి తప్ప మరొకటి కాదు

జూనియర్ కేఏ పాల్ చేతలు మానుకో..!



షాద్ నగర్ : నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా నిరంతరం ప్రజల్లో ఉంటూ సేవలందిస్తున్న స్థానిక శాసనసభ్యుడిపై షాద్ నగర్ జూనియర్ కేఏ పాల్ గా పేరు గాంచిన పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి నిరాధారమైన, చవకబారు ఆరోపణలు చేస్తే సహించేది లేదని గిరిజన ఆదివాసీ రాష్ట్ర కోఆర్డినేటర్ రఘు నాయక్ తీవ్రస్థాయిలో హెచ్చరించారు. షాద్‌నగర్ పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల స్థానిక నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఎమ్మెల్యేను ఉద్దేశించి చేసిన విమర్శలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఎమ్మెల్యేకు పనులు చేయడం చేతకాదని, పరిపాలనపై అవగాహన లేదంటూ మాట్లాడటం విష్ణువర్ధన్ రెడ్డి అజ్ఞానానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధిని ప్రశ్నించే హక్కు ఎవరికైనా ఉంటుందని, అయితే అభివృద్ధిని విస్మరించి వ్యక్తిగత విమర్శలు, బెదిరింపు ధోరణికి దిగితే ఇక్కడ భయపడేవారు ఎవరూ లేరని స్పష్టం చేశారు.అభివృద్ధి పనుల ప్రగతిని చూడండిఎమ్మెల్యే ఆధ్వర్యంలో నియోజకవర్గంలో రికార్డు స్థాయిలో నిధులు మంజూరై అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయని రఘు నాయక్ పేర్కొన్నారు. ప్రజల రాకపోకలు, దర్గా మార్గ ప్రయాణికుల సౌకర్యార్థం వై-జంక్షన్ విస్తరణ, ఆర్ అండ్ బి రహదారి పనుల కోసం పార్టీలకు అతీతంగా కేంద్ర, రాష్ట్ర అధికారులతో ఎమ్మెల్యే స్వయంగా మాట్లాడి మంజూరు చేయించారని వెల్లడించారు.విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ జూనియర్ కళాశాల ఆధునికీకరణ కోసం దాదాపు రూ.15 కోట్లు సమీకరించడం జరిగిందన్నారు. కొందుర్గు ప్రాంతంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ప్రాజెక్టు కింద సుమారు రూ.250 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారని తెలిపారు. హైదరాబాద్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు స్వగ్రామంలో అత్యాధునిక ‘తెలంగాణ పబ్లిక్ స్కూల్’ ఏర్పాటుకు నిధులు సాధించిన ఘనత ఎమ్మెల్యేకే దక్కుతుందని స్పష్టం చేశారు. ‘కామ్రేడ్’ పదం వాడే అర్హత నీకు ఉందా?’ఖబర్దార్ కామ్రేడ్’ అంటూ పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి హెచ్చరికలు జారీ చేయడాన్ని రఘు నాయక్ ఎద్దేవా చేశారు. “కామ్రేడ్ అంటే సహచరుడు, ప్రజా ఉద్యమాల్లో కలిసి నడిచే తోటి సోదరుడు అని అర్థం. జాతి నిర్మాత జవహర్‌లాల్ నెహ్రూ సైతం ఆ పదాన్ని గౌరవప్రదంగా ఉపయోగించారు. మతం, కులం పేరిట ప్రజల మధ్య చిచ్చుపెట్టే సిద్ధాంతాలు కలిగిన బిజెపి పార్టీలో ఉండే నాయకులకు ‘కామ్రేడ్’ పదాన్ని పలికే నైతిక హక్కు లేదు” అని ఘాటుగా బదులిచ్చారు. నిజంగా నియోజకవర్గ ప్రజల క్షేమం కోరే వారైతే ప్రజాసమస్యలపై నిర్మాణాత్మకమైన సలహాలు, సూచనలు ఇవ్వాలని, వాటిని ప్రభుత్వం చిత్తశుద్ధితో స్వీకరిస్తుందని తెలిపారు. అలా కాకుండా మీడియా ముందు మైలేజ్ కోసం అవాకులు చవాకులు పేలితే రాజకీయంగా గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఏ కాంగ్రెస్ పార్టీని అయితే పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి తిడుతున్నాడో అదే పార్టీ నుండి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా ఎంపికైన విషయాన్ని మరువద్దని సూచించారు. నువ్వు చేసే పిచ్చి పనులకు ఇక్కడ ప్రజలు జూనియర్ కేఏ పాల్ అని మీపై ప్రచారం చేస్తున్నారని ఇది గమనించుకొని మసలుకోవాలని పేర్కొన్నారు. గతంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్ అనుచరుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డిని చెంపదెబ్బ కొట్టిన అంశాన్ని సైతం ఆయన ప్రస్తావించారు. ఈ పాత్రికేయుల సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చంది తిరుపతి రెడ్డి, మహబూబ్, రమేష్, చంద్రశేఖర్ గౌడ్, చందం నరసింహులు, జంగయ్య, డిప్యూటీ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ముక్కు పోగులు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలపై దాడులు అమానుషం

దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలి

తీవ్రంగా ఖండించిన డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 04(ప్రజా జ్యోతి): హైదరాబాద్‌లోని బాలాపూర్ పరిసర ప్రాంతంలో మహిళలపై జరిగిన దాడి ఘటనను వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ తీవ్రంగా ఖండించారు. మతం పేరుతో మహిళలపై దాడులకు పాల్పడటం అత్యంత హేయమైన చర్య అని, ఇలాంటి ఘటనలు నాగరిక సమాజంలో ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛ ప్రతి పౌరుడి హక్కు అని, ఇతరుల మత విశ్వాసాలను, వ్యక్తిగత గౌరవాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని ఆయన సూచించారు. ఏవైనా అభ్యంతరాలు ఉంటే పోలీసులను ఆశ్రయించి చట్టపరంగా పరిష్కరించుకోవాలే తప్ప, చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని మహిళలపై దాడులకు పాల్పడటం సమర్థనీయం కాదని స్పష్టం చేశారు. ఈ ఘటనపై ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం తక్షణమే స్పందించి బాధిత మహిళలకు పూర్తి రక్షణ కల్పించాలని, దాడికి పాల్పడిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో అన్ని మతాల ప్రజలు సోదరభావంతో, ప్రశాంతంగా జీవించే వాతావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. మహిళలపై దాడులు ఏ మతం పేరుతో జరిగినా సహించేది లేదని, బాధితులకు న్యాయం జరగాలని, రాష్ట్రంలో మత సామరస్యం వెల్లివిరియాలని డాక్టర్ మెతుకు ఆనంద్ పేర్కొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్ లో కామర్స్ విద్యార్థులకు టాలీ ఈ. ఆర్. పి పై కార్యశాల





ఉప్పల్,నవంబర్ 04, (ప్రజాజ్యోతి): ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్ లో బుధవారం రోజున కామర్స్ విభాగం తరపున “టాలీ ఇ.ఆర్.పి.9” పై కార్యశాలని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా.కె. విజయ్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు ట్యాలీ కోర్సు నేర్చుకున్న తర్వాత కంపెనీలలో మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని విద్యార్థులకు తెలియపరిచినారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా జడ్చర్ల లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకి చెందిన డా.వి.శ్రీనివాసులు, వాణిజ్యశాస్త్ర సహ ఆచార్యులు విచ్చేసి విద్యార్థులకు టాలీ ఈ ఆర్ పి 9 గూర్చి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో నేర్పించడం జరిగినది. విస్తృత ఉపన్యాసం చేసినారు. టాలీ ఇ.ఆర్.పి సాఫ్ట్ వేర్ లో నమోదుల ను గురించి వివరించారు. వైస్ ప్రిన్సిపాల్ , వాణిజ్యశాస్త్ర విభాగం అధిపతి డా, చిందం సత్యనారాయణ మాట్లాడుతూ ఈ సబ్జెక్టుపై మంచి పట్టుసాధించాలని విద్యారులను కోరినారు. ఈ కార్యక్రమానికి డా.ఎన్.రాజశ్రీ, డా.జి.తిరుపతయ్య, కె. గీత, డా.ఎస్.యమునారాణి జె.విశ్వనాథ్ కుమార్, పి.విజయ్ కుమార్, డా.వి.శ్రీనివాసరావు, డా.ఆర్ చంద్రసాగర్, డా.పి.వెంకటేశ్వర్లు, అనూష విద్యార్థులు పాల్గొన్నారు.

దివ్యాంగుల బస్ పాస్ మేళా సక్సెస్

50 శాతం రాయితీ టికెట్ పాసులను అందజేసిన డిఎం



తాండూరు నవంబర్ 4 ప్రజా జ్యోతి :- తెలంగాణ ఆర్టీసీ ద్వారా దివ్యాంగులకు 50 శాతం రాయితీ పొందే విధంగా బస్సు పాసులను జారీ చేయడం జరిగిందని తాండూరు ఆర్టిసి డిపో మేనేజర్ ప్రవీణ్ కుమార్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి నర్సిములు ఆధ్వర్యంలో తాండూర్ ఆర్టీసీ బస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో 40 మంది అర్హత కలిగిన దివ్యాంగులకు బస్ పాస్ లను జారీ చేయడం జరిగిందన్నారు. తాండూర్ ఆర్టీసీ బస్ స్టేషన్ వద్ద బుధవారం ప్రత్యేకంగా బస్సు పాస్ మేళాను ఏర్పాటుచేసి ప్రతి ఒక్క దివ్యాంగు లు రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సులలో 50 శాతం రాయితీ టికెట్ పొంది ప్రయాణించే అవకాశం కల్పించడం జరిగింది అన్నారు. అదేవిదంగా దివ్యాంగులకు కేటాయించిన సీట్లలో వారినే కూర్చునే విధంగా, కండక్టర్, డ్రైవర్లకు,తగు సలహాలు సూచనలు ఇవ్వాలని సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో, వికలాంగుల సమైక్య జిల్లా అధ్యక్షుడు పోతురాజు సుధీర్,బస్ పాస్ కంట్రోలర్ జగన్నాథం , వెంకటేశం,బస్ పాస్ సెక్షన్ ఇంచార్జి శ్రీనివాస్ రెడ్డి,తాండూర్ నియోజకవర్గంలోని వివిధ మండలాలలోని, గ్రామాల దివ్యాంగులు,ప్రవీణ్ కుమార్, రాజు, ఎల్లప్ప మోహన్,ఖలీల్, సలీం పాషా, శంకర్, అహ్మద్, ప్రభాకర్ రెడ్డి,శ్రావణ్,నర్సిములు,ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మెహిదీపట్నం హోటల్లో అగ్నిప్రమాదం

హైదరాబాద్ : మెహిదీపట్నం కింగ్స్ రెస్టారెంట్లో రాత్రి 11:40 గంటలకు అగ్నిప్రమాదం జరిగింది. నూడుల్స్ తయారుచేసే ప్రాంతంలో మంటలు చెలరేగాయి. సమాచారం అందిన వెంటనే రంగంలోకి దిగిన ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేసారు. లంగర్ హౌస్, అంబర్‌పేట నుంచి ఘటనా స్థలానికి ఫైర్ ఇంజన్లు చేరుకున్నాయి. ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. అగ్నిప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. అయితే. ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించకపోవడంతో ఘటన జరిగిందని అధికారులు అనుమానిస్తున్నారు.

నేను శపిస్తే ఎవరూ ఆ శాపం నుంచి తప్పించుకోలేరు : కేఏ పాల్, ప్రజాశాంతి పార్టీ

హైదరాబాద్ : అమెరికా మిడ్ టర్మ్ ఎన్నికల్లో ట్రంప్ ఓటమితో ప్రపంచానికి మేలు జరుగుతుంది. యుద్ధ పిపాసులుగా ఉండే నేతలకు ఓటమే ఎదురవుతుందని ప్రజాశాంతి పార్టీ అధినేత కెఏ పాల్ అన్నారు. ఇజ్రాయెల్లో నెతన్యాహూ పరిస్థితి కూడా ఇలాగే ఉంది. ఇరాన్ యుద్ధం ఆపకపోతే మాజీ స్పీకర్గా మారతావు అంటూ స్పీకర్ మైక్ జాన్సన్ను హెచ్చరించాను. కళ్లు నెత్తికెక్కిన రాజకీయ నేతలు ఎవరికైనా ఇదే పరిస్థితి ఎదురవుతుందని అన్నారు. నేటి ప్రపంచంలో ట్రంప్ కంటే పవర్ఫుల్ నేత ఎవరూ లేరు. ఎన్ని బెదిరింపు కాల్స్ వచ్చినా నేను ట్రంప్ తీరును వ్యతిరేకిస్తూ వచ్చాను. ఇది మన దేశంలో ముఖ్యమంత్రులు, నేతలకు కూడా హెచ్చరికే. మతం పేరుతో గొడవలు పెట్టేవారికి ఇదే నా హెచ్చరిక.